


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 65 | 17-05-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# సెమీ కండక్టర్ల విషయంలో భారత్ దూసుకెళ్తోంది

మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం

యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన

మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ

2 లో..





సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశం లోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెద ర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు.



## పెట్రో ధరల పెంపు..ప్రజల నెత్తిన పిడుగు

ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం

ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్

2

పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.

2




## బంగారం ధరల్లో పతనం

పదిగ్రాములపై రూ.980ల మేర తగ్గిన ధర

రూపాయి మారకం కనిష్టానికి చేరిక

భారత్‌లో శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో పతనం కనిపించింది. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు యూఎస్ డెట్ సెక్యూరిటీలపై రాబడులు పెరగడం, డాలర్ బలపడుతున్న నేపథ్యంలో దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరా బాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980ల మేర తగ్గి రూ.1,56,930కు పడిపోయింది.

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్



2

తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది. సుదూర ప్రాంతం కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే.

## 22న నాటి మ్యాచ్ కోసం నకిలీ యాప్‌లు

జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించిన సిపి

హైదరాబాద్,



మే 22న ఉప్పల్ వేదికగా జరగనున్న ఎస్ఆర్‌హెచ్, ఆర్సీబీ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మలచుకుంటున్నట్లు సీపీ సజ్జనార్ హెచ్చరించారు. 'సోషల్ మీడియా వేదికగా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన 'డిస్ట్రిక్ట్' యాప్‌ను పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి, తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తున్నారు. ఫేక్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత్త. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికార లింకులను నమ్మి మోసపోవద్దు.

## పోక్సో కేసులో లొంగిపోయిన బండి భగీరథ్..

హైదరాబాద్:



పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అద్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అద్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు.

## ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

భూమ్మీద ప్రపంచ పటంలో పాక్ ఉండదు

పాక్‌ను నేరుగా హెచ్చరించిన ఆర్మీ చీఫ్ ద్వివేదీ

2



## 18న కేరళలో యూడిఎఫ్ ప్రభుత్వం

నేడు గవర్నర్‌కు మంత్రుల జాబితా

కాబోయే సిఎం అభ్యర్థి సతీషన్ వెల్లడి

తిరువనంతపురం,

కేరళంలో యూడీఎఫ్ ప్రభుత్వం 18న కొలువు తీరనుంది. మంత్రివర్గం ఏర్పాటుపై భాగస్వామ్య పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, ఈనెల 17వ తేదీ ఆదివారంనాడు మంత్రుల జాబితాను గవర్నర్‌కు అందజేస్తామని ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్నట్టు వీడీ సతీశన్ తెలిపారు. మే 18న తనతో పాటు మంత్రులంతా ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) నేతలతో శనివారంనాడు సమావేశానంతరం మీడియాతో సతీశన్ మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని విమర్శలుచేసినా సెక్యులర్ విధానాన్ని కొనసాగించేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు సతీశన్ చెప్పారు. 'కేరళంలో కొన్ని శక్తులు విద్వేష ప్రచారం సాగిస్తున్నాయి.కానీ ముస్లిం లీగ్, వారి నేత పనక్కాడ్ సైయిద్ సాదిఖ్ అలి బలమైన సెక్యులర్ విధానాలకు కట్టుబడి ఉన్నారు. యూడీఎఫ్ కూడా సెక్యులర్ విధానానికి కట్టుబడి ఉంది. ఈ విధానాన్ని కొనసాగిస్తాం' అని వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఐయూఎంఎల్‌తో యూడీఎఫ్ పొత్తును బీజేపీ, సీపీఎం లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేశాయని, కానీ ప్రజలు ఆ ఆరోపణలను తిప్పికొట్టి 102 సీట్లలో తమను గెలిపించారని సతీశన్ చెప్పారు.

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

## ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం

## ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సీఎం రేవంత్ పోస్ట్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# బంగారం ధరల్లో పతనం

## పదిగ్రాములపై రూ.980ల మేర తగ్గిన ధర

## రూపాయి మారకం కనిష్టానికి చేరిక

న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి

భారత్‌లో శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో పతనం కనిపించింది. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు యూఎస్ డెట్ సెక్యూరిటీలపై రాబడులు పెరగడం, డాలర్ బలపడుతున్న నేపథ్యంలో దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980ల మేర తగ్గి రూ.1,56,930కు పడిపోయింది. 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.900ల మేర తగ్గి రూ.1,43,850కు చేరుకుంది. నగరంలో కిలో వెండి ధర రూ.15 వేల మేర తగ్గి రూ.2.9 లక్షలకు దిగింది. దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సగటున రూ.950 మేర తగ్గింది. వెండి ధరలో రూ.10 వేల మేర కోత పడింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,910కు చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,47,500 వద్ద ట్రేడవుతోంది. న్యూఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,57,080గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,44,000గా ఉంది. ముంబైలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,930కు చేరుకోగా 22 క్యారెట్ల వెండి ధర 1,43,850కు చేరింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో కిలో వెండి ధర రూ.3 లక్షల మార్కు దిగువకు చేరుకుంది. చెన్నైలో గరిష్ఠంగా కిలో వెండి రూ.2.9 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇదిలావుంటే భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ శుక్రవారం ఒక దశలో 50 పైసలు క్షీణించి రూ.96.14కు చేరుకుంది. డాలర్–రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.96 మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి. అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ పెరగడం, డాలర్ బలోపేతం, దేశీయంగా ధరలు మరింత ఎగబాకవచ్చన్న ఆందోళనలు ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. అయితే, ఆర్‌బీఐ జోక్యంతో రూపాయి మళ్లీ కాస్త కోలుకుంది. దాంతో డాలర్‌తో మారకం రేటు 17 పైసల నష్టంతో రూ.95.81 వద్ద ముగిసింది. ఇది కనిష్ఠ ముగింపు స్థాయి కూడా. గురువారం సెషన్‌లో డాలర్‌తో రూపీ మారకం రేటు 2 పైసలు లాభపడి రూ.95.64 వద్ద క్లోజైంది. అంతర్జాతీయంగా ఆరు ప్రధాన కరెన్సీలతో పోలిస్తే డాలర్ ఇండెక్స్ 0.34 శాతం పెరిగి 99.15 స్థాయిలో ట్రేడైంది. బ్రెంట్ ముడి చమురు బ్యారల్ ధర ఒక దశ లో 3.14 శాతం పెరిగి 109.04 డాలర్లకు చేరుకుంది. 6 రోజుల్లో 2 శాతం డౌన్: గడిచిన 6 ట్రేడింగ్ సెషన్లలో డాలర్‌తో రూపాయి మారకం విలువ దాదాపు 2 శాతం క్షీణించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 6 శాతానికి పైగా పతనమైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, దాంతో చమురు ధరలు 100 డాలర్ల పైకి ఎగబాకడం, మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ, ద్రవ్యోల్బణ భయాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) ప్రవాహం తగ్గడం వంటి అంశాలు మన కరెన్సీపై ఒత్తిడి పెంచాయని ఫారెక్స్ వర్గాలు పేర్కొన్నాయి. కాగా రూపాయిపై ఒత్తిడి కొనసాగనుందని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అన్నారు. ముున్ముందు సెషన్లలో డాలర్–రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.95.60–96.20 శ్రేణిలో కదలాడవచ్చన్నారు.

# తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

## చైనా పర్యటన తరవాత వైఖరిలో మార్పు

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది. సుదూర ప్రాంతం కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి అని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్ర్య ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా–చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తైవాన్ జలసంధిలో అంతటా శాంతి, స్థిరత్వాన్ని పరిరక్షించడమే ఇరుదేశాల మధ్య ఉన్న అతిపెద్ద విషయమన్నారు. అమెరికా– చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలే తప్పా... ప్రత్యర్థులుగా కాదని అన్నారు. తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా కోరుకుంటోంది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలన్నది చైనా వాదన. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అని ఇంతకాలం అమెరికా స్పష్టం చేస్తూ వచ్చింది. దానికి భిన్నంగా ఇప్పుడు ట్రంప్ మాట్లాడుతున్నారు. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించాలా, వద్దా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పడమూ ఆయన వైఖరిలో మార్పును వెల్లడిస్తోంది.



# సెమీ కండక్టర్ల విషయంలో భారత్ దూసుకెళ్తోంది

## మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం

## యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన

## మన సంస్కృతీ సంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

## నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి






సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.





# బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు

## బండి సంజయ్ నివాసాల్లో సోదాలు

## ఐదు బృందాలు ముమ్మర గాలింపు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బండి భగీరథ్ పై పేట్ బషీరాబాద్ పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో తనిఖీలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు.. ఢిల్లీ, కరీంనగర్, హైదరాబాద్‌లో పోలీస్ బృందాలుగా గాలింపు కొనసాగిస్తున్నారు. అతని కోసం 5 బృందాలు గాలిస్తున్నాయని తెలిపిన పోలీసులు వెల్లడించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పోక్సో కేసులో భగీరథ్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బాలిక స్టేట్‌మెంట్ ఇప్పటికే పోలీసులు రికార్డు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు మేజిస్ట్రేట్ ఎదుట బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మరోసారి రికార్డు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం భగీరథ్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మే 8న పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాలిక ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసులో లైంగిక వేధింపుల ఆరోపణలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ కేసులో విచారణ నిమిత్తం రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరయ్యారు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని, పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# నీట్ పేపర్ లీక్ కేసు

## పుణెకు చెందిన బాటనీ

## టీచర్ మనీషా అరెస్ట్

పుణె,

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మరో కీలక సూత్రధారి, పుణెకు చెందిన బోటనీ టీచర్ మనీషా మందారేను సీబీఐ అరెస్ట్ చేసింది. ఆమె నీట్ బయాలజీ ప్రశ్నాపత్రం లీక్ కావడంలో కీలక పాత్ర పోషించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పుణెకు చెందిన మనీషా బోటనీ విభాగంలో సీనియర్ అధ్యాపకురాలు మనీషాను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పక్రియలో స్జబెక్ట్ ఎక్స్‌పర్ట్‌గా నియమించింది. ఏప్రిల్ నుంచి ఆమె కొందరు నీట్ అభ్యర్థులకు తన ఇంటి వద్దే శిక్షణా తరగతులను నిర్వహించారు. ఆ సమయంలోనే ఆమె వారికి నీట్ పరీక్షకు సంబంధించిన బోటనీ, జువాలజీ పేపర్లలోని ప్రశ్నలను లీక్ చేశారు. ఆ ప్రశ్నలను నోట్ బుక్‌లో రాసుకోవాలని, టెక్ట్స్ బుక్‌లో మార్క్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆమె లీక్ చేసిన ప్రశ్నలు మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షలోని ప్రశ్నలతో సరిపోలినట్టు సీబీఐ అధికారులు వెల్లడించారు . ఇప్పటికే ఈ కేసులో పుణెకు చెందిన కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణిని కూడా సీబీఐ అరెస్ట్ చేసింది. కులకర్ణి గత కొన్నేళ్లుగా నీట్ ప్రశ్నాపత్రం రూపొందించే అధికారిక నిపుణుల కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. కాగా, నీట్ ప్రశ్నాప్రతం లీకేజీ వ్యవహారంలో ఇప్పటివరకు ఢిల్లీ, జైపూర్, నాసిక్, పుణె, గురుగ్రామ్, అహిల్యానగర్ నుంచి తొమ్మిది మందిని సీబీఐ అరెస్ట్ చేసింది.


# ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

## భూమ్మీద ప్రపంచ పటంలో పాక్ ఉండదు

## పాక్‌ను నేరుగా హెచ్చరించిన ఆర్మీ చీఫ్ ద్వివేదీ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ భారత్‌పై దాడులు కొనసాగిస్తే ప్రపంచపటంలో పాకిస్థాన్ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. భౌగోళికంగా ఉండాలా లేక చరిత్రలో కలిసిపోవాలా అనేది పాకిస్థాన్ తేల్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. భారత్‌పై దాడులు చేసే ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం ఆపాలని ఆయన పాక్‌ను హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకీ వెళ్లదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. అలాగే గతేడాది పహల్గాం దాడికి ప్రతిస్పందనగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ద్వివేది మాట్లాడారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాల ఉనికిని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి తెలియజేశాం. ఉగ్ర స్థావరాలకు సంబంధించిన ఆధారాలు అందజేశాం. పాకిస్థాన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలి. ఆపరేషన్ సిందూర్ రెండో వెర్షన్ మరింత తీవ్ర స్థాయిలో ఉంటుంది. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ పౌరుల రక్షణ, శ్రేయస్సు విషయంలో రాజీ పడదు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుంది' అని ద్వివేది తేల్చి చెప్పారు. ఒవకేళ పాకిస్థాన్ ఉగ్రవాదులను పోషించి, వాళ్లను ఇండియా మీదకు ఉసి గొల్పుతే, అప్పుడు ఆ దేశం ఈ భూమ్మీద ఉండాలా లేదా అన్న అంశాన్ని వాళ్లే నిర్ణయించు కోవాల్సి ఉంటుందన్నారు. చరిత్రలో ఆ దేశానికి స్థానం ఉండాలంటే ఉగ్రవాదులను పెంచి పోషించరాదన్నారు. మానేక్‌షా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకవేళ ఆపరేషన్ సింధూర్ చేపట్టడానికి దారి తీసిన పరిస్థితులు మళ్లీ వస్తే ఏం చేస్తారని ఆయన్ను ప్రశ్నించారు. జనరల్ ద్వివేది తన వ్యాఖ్యల్లో పాకిస్తాన్‌కు నేరుగా వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇండియా నిలుస్తుందన్నారు. గత ఏడాది మే 7వ తేదీన పాక్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత పాక్ దాడులు చేసినా.. ఇండియా వాటిని తిప్పికొట్టింది. సుమారు 88 గంటల పాటు రెండు దేశాలు యుద్ధం కొనసాగించాయి. మే 10వ తేదీ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగింది.



## బదిలీపై వెళ్తున్న మినిస్టీరియల్ స్టాఫ్ కు సన్మానం



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో భాద్యతలు నిర్వహిస్తూ..కొత్తగూడెం 5 వ బెటాలియన్ కు బదిలీపై వెళ్తున్న మినిస్టీరియల్ సిబ్బంది సెక్షన్ సూపరిండెంట్ జానకిరామ్, సీనియర్ అసిస్టెంట్ షరీఫ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది చేసిన సేవలను కొనియాడుతూ, కొత్త స్థానంలోనూ విజయవంతంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏవో చంద్రకళ, మినిస్టీరియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మచ్చ నారాయణ నియామకం

రాయికల్ మే 16 (అక్షర కలం):



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మచ్చ నారాయణను నియమించినట్లు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు సూచన మేరకు ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మచ్చ నారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంపీ ధర్మపురి అర్వింద్, నియోజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, పట్టణ శాఖ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి మరియు బీజేపీ కుటుంబ సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ఓబీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని మచ్చ నారాయణ తెలిపారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాలి

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

అక్షర కలం సిద్దిపేట మే16:




సిద్దిపేట రైతులకు ఇబ్బందులు కలగకుండా వడ్ల కొనుగోళ్లు చేపట్టాలి.రైతులకు ఇబ్బందులు కలగకుండా వడ్ల కొనుగోళ్లు చేపట్టాలి. వడ్ల కొనుగోలు ప్రక్రియపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి రైతులకు ఇబ్బందులు కలగకుండా వడ్ల కొనుగోళ్లు చేపట్టాలి.వడ్ల కొనుగోలు విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశించినట్లు దుబ్బాక ఇంచార్జ్ శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంత్రి సూచనల మేరకు నియోజకవర్గంలోని ఏఎంసీ ఛైర్మెన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు అందరూ వడ్ల కొనుగోలు కేంద్రాల రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే స్పందించి,ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండి సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు నాయకులకు సూచనలు జారీ చేశారు.అలాగే వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 16:

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శనివారం జిల్లాలోని దండేపల్లి మండలం కన్నెపల్లి, గూడెం, నంబాల, వెల్గనూరు లలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్ధవంతంగా చేపట్టాలని తెలిపారు. వడ్ల బస్తాలను సరైన రీతిలో నింపాలని, తూకం నిబంధనలు పాటించాలని, కేటాయించిన ప్రకారం



గోదాములు, రైస్ మిల్లులకు తరలించాలని, గోని సంచులు, అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు అందించిన వరుస సంఖ్య ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం బస్తాల తరలింపు ప్రక్రియలో హమాలీలు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని తెలిపారు. ధాన్యం తరలింపు వేగవంతం చేసేందుకు తగినంత మంది హమాలీలను పనిలోకి తీసుకోవాలని, రోజుకు కనీసం 50 లారీలు తగ్గకుండా దండేపల్లి మండలంలోని వడ్ల కేంద్రాలకు పంపాలని గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి, ఎపిఎం, సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ సీజన్ లో సన్న వరి ధాన్యం పండించేందుకు రైతులు ముందుకు రావాలి.. జిల్లా కలెక్టర్ కె హైమావతి



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో వరి ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో 5000 మెట్రిక్ టన్నుల గోదాం లో 2 గోదాములో హుస్నాబాద్, అక్కన్న పేట మండలాలకు సంబంధించిన వారి ధాన్యాన్ని దిగుమతి చేస్తున్నామని తెలిపారు.ఒక గోదాములో దాదాపు పూర్తిగా నిండిందని ఇంకో గోదాం లో ఉన్న గన్ని బ్యాగులను వేరొక గోదాములకి తరలించి ఇందులో కూడా ధాన్యాన్ని దిగుమతి చెయ్యాలని తెలిపారు. అకాల వర్షాల వలన రైతులు నష్టపోకుండా ఈ మార్కెట్ కమిటీ గోదాములో ప్రస్తుతానికి ధాన్యం దిగుమతి చేస్తున్నామని తెలిపారు.ఈ ఏఎంసి లలో హమాలీ ఇందులో మాత్రమే పని చెయ్యాలని బయటికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి రెడ్డి నీ ఆదేశించారు. ఏ ఏం సి లో రైతులతో మాట్లాడుతూవచ్చే ఖరీఫ్ లో సన్న వడ్లను పండించాలని, సన్న వడ్లకు బోనస్ తో పాటు మన జిల్లాలో పండించిన బియ్యం జిల్లాలోని ప్రజలకు సరిపోతుందని సూచించారు.రేషన్ షాప్ లలో సన్న బియ్యం సరిపోక వేరే జిల్లాల నుండి దిగుమతి చేసుకున్నట్లు అందుకే రైతులు సన్న వరి పండించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, ఏసిపి సదానందం, తహసిల్దార్ లక్ష్మా రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో ధాన్యం కొనుగోలు, రవాణా మరియు అన్‌లోడింగ్ కార్యకలాపాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్

అక్షర కలం సిద్ధిపేట మే 16:

ప్రస్తుతం కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా మరియు అన్‌లోడింగ్ ప్రక్రియలు సజావుగా సాగేందుకు సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ తెలిపారు.ఈ ఏర్పాట్లలో భాగంగా, ఐకేపీ మరియు ప్యాక్స్ (పిఎసిఎస్) కొనుగోలు కేంద్రాలను





నిరంతరం తనిఖీ చేస్తూ, గుర్తించిన అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ధాన్యం అన్‌లోడింగ్ జరుగుతున్న రైస్ మిల్లులను కూడా పరిశీలిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నారు.సున్నితమైన మరియు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రైతులు ధాన్యం కొనుగోలు, రవాణా మరియు అన్‌లోడింగ్ సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలు మరియు రవాణా మార్గాల వద్ద పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ట్రాఫిక్ రద్దీ, వివాదాలు మరియు రవాణాలో జాప్యాలు తలెత్తకుండా అవసరమైన చర్యలు కూడా తీసుకుంటున్నారు.సమర్థవంతమైన భద్రతా అమలుకు రెవెన్యూ, సివిల్ సప్లైస్ మరియు ఇతర సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని క్షేత్రస్థాయి పోలీసు అధికారులకు సూచించారు.సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ జిల్లా వ్యాప్తంగా పలు కొనుగోలు కేంద్రాలు, రవాణా మార్గాలు మరియు రైస్ మిల్లులను స్వయంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రశాంతంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని, రైతులకు అన్ని విధాలా సహకారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు సీజన్ మొత్తం రైతులకు సురక్షిత వాతావరణం కల్పిస్తూ, శాంతిభద్రతలను పరిరక్షించేందుకు సిద్ధిపేట పోలీసులు కట్టుబడి ఉన్నారని కమిషనర్ తెలిపారు.

## బి ఎల్ టి యుకార్యాలయంలో మారోజు వీరన్న 28 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

అక్షర కలం సిద్దిపేట మే 16:




సిద్దిపేట జిల్లా కేంద్రంలోఈ రోజు మారోజు వీరన్న 28వ సందర్భంగా బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సాడిమేల డేవిడ్, లు మాట్లాడుతూ నేడు కులవర్గ జమిలి పోరాట సిద్ధాంతకర్త, సామాజిక తెలంగాణ స్వాప్నికుడు కామ్రేడ్ మారోజు వీరన్న 28వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం. మారోజు వీరన్న 1962 జనవరి 1న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కర్విరాల కొత్తగూడెంలో గుండగాని సూరమ్మ, మారోజు రామలింగం దంపతులకు జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ భూభౌతిక శాస్త్రం చదివిన వీరన్న, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించి వీరన్న'గా పేరుగాంచారు. ఈ దేశంలో కులం కూడా ఒక అస్తిత్వమని, కులవ్యవస్థ నిర్మూలనకు కులాన్ని సాధనంగా చేసుకోవాలని తేల్చిచెప్పి, దళిత-బహుజన కార్మిక వర్గ దృక్పథంతో కులవర్గ జమిలి పోరాటాలు నిర్మించాలని సూత్రీకరించారు. 1997లో సూర్యాపేటలో బహిరంగ సభ నిర్వహించి 'తెలంగాణ మహాసభ'ను స్థాపించిన వీరన్న, వలసాధిపత్య అగ్రకుల దోపిడీ పాలన పోయి బహుజన రాజ్యం రావాలని 1996లోనే పిలుపునిచ్చారు. 'ఇండియాలో ఏం చేయాలి' అన్న పుస్తకం రాసి ఇండియాలో ఉద్యమాలకు నూతన పంథాను నేర్పించారు. క్యాపిటేషన్ ఫీజుకు వ్యతిరేకంగా, మండల్ అనుకూల ఉద్యమంలో, గద్దర్‌పై కాల్పులకు వ్యతిరేకంగా రోడ్డెక్కి పోరాడారు. రైతాంగ సమస్యలు, జలసాధన పోరాటాల్లో వీరన్న లేకుండా సభలు జరిగేవి కావు. వీరన్న 1999 మే 16న పోలీసు ఎన్‌కౌంటర్‌లో అమరులయ్యారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకున్నా, ఆయన అందించిన మార్గం దళిత, బహుజన వర్గాలకు నేటికీ మార్గదర్శకంగా నిలిచింది. భౌగోళిక తెలంగాణ కాదు, ప్రజాస్వామిక తెలంగాణ కావాలని, బహుజనులకు రాజ్యాధికారం దక్కాలని వీరన్న కలలుగన్నారు. కావున, నేడు వీరన్న 28వ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలైన కుల నిర్మూలన, సామాజిక న్యాయం, అంతిమంగా బహుజన రాజ్యాధికారం సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బి ఎల్ టి యు బీడీ రంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కడవేరుగు శ్రీహరి, బి ఎల్ టి యు జిల్లా నాయకులు ర్యాకం మహేష్, దానబోయిన రాజు ,శివరాత్రి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 16:

పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో పారిశుద్ధ్యం, రోడ్డు విస్తరణ పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ



సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రజలకు త్రాగునీరు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తద్వారా ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని, వ్యాధుల నియంత్రణలో పరిశుభ్రత కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రహదారి విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని, అభివృద్ధి పనుల అనంతరం రహదారి ప్రయాణం మరింత సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ప్రజలతో మాట్లాడి వార్డులో నెలకొన్న సమస్యల వివరాలు తెలుసుకొని అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 6వ వార్డులో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి లతో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సంబంధించి రైతుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులకు వేగంగా తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యం తరలింపునకు సరిపడా లారీలను కేటాయించాలి.. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 16:

ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం తరలింపుకు సరిపడా లారీలను కేటాయించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి వరి ధాన్యం తరలింపునకు లారీలను కేటాయించే గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, రైతుల వద్ద నుంచి నిబంధనలకు అనుగుణంగా తాలు, తప్ప, ఎలాంటి మట్టి గడ్డలు లేని, నిర్దేశిత తేమ శాతంతో నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు చేసి తరలించే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం తరలింపుకు సరిపడా లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, లేని పక్షంలో సంబంధిత గుత్తేదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఐకెపి, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియపై అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వద్ద నుంచి నిబంధనలు మేరకు ఎఫ్ఏక్యూ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, నీడ



ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలకు తప్ప, తాలు, మట్టి గడ్డలు లేని ధాన్యాన్ని తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచిన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం తెలిపే పరికరాలు, టార్పాలిన్లు, ఇతర పరికరాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్

ఇరాన్‌పై దాడితో ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్ ఇంకా మేల్కొనలేదు. తనవల్ల ప్రపంచం అతలాకుతలం అయ్యిందే అన్న కించిత్ చింతన కూడా కానరావడం లేదు. పైపెచ్చు..ఇరాన్‌ను భూమండలం మీద లేకుండా చేస్తామని కూడా ప్రకటించారు. ఇరాన్ సంగతి ఎలా ఉన్నా...భారత్ లాంటి దేశాలు చమురు ధరలతో విలవిల్లాడుతున్నాయి. ఆర్థిక సంక్షోభం తప్పేట్లుగా లేదు. చమురు రవాణా ఆగిపోవడంతో పాటు, ముడి చమురు ధరలు పెరగడంతో నానాయాతన పడాల్సి వస్తోంది. తాజాగా భారత్‌లో పెట్రో, డీజిల్ దలరు పెరిగాయి. ఈ పెరుగుదల ఒక్క ఇంధనంపైనే ఉండదు. ఇకనుంచి అన్నిరంగాల పై దీని ప్రభావం పడుతుంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విమానయాన రంగం ఇప్పటికే గగనకుసుమమైంది. ఇది మరింత ప్రమాదంలో పడనుంది. వెరసి సామాన్యుల బతుకులు భారం కానున్నాయి. పొదుపు మంత్రం ప్రకటించిన ప్రధాని మోడీ కాన్వాయ్‌లను తగ్గించారే తప్ప, అసలు పొందుపు విషయంలో మాట్లాడడం లేదు. దేశంలో ప్రజాప్రతినిధుల దుబారాను తగ్గించే ప్రయత్నాలపై ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. దీనికితో తోడు ఈ సంక్షోభం దృష్ట్యా ఐటి కంపెనీల్లో ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి. రిక్రూట్‌మెంట్లు తగ్గాయి. ప్రధాని మోడీ ఇచ్చిన వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానం అమలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కరోనా సమయంలో విధిలేక ఆఫీసులు మూసుకున్న ఐటి కంపెనీలు ఇప్పుడు ఉద్యోగులను వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిమితం చేయదల్చుకోలేదు. దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఉద్యోగులు వీలైనంత వరకు ఇంటి నుండే పని చేసే విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో, దేశీయ ఐటీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 9 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి ప్రతిరోజూ సగటున 50 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల అటు ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, భారీగా ఇంధనం ఖర్చవుతోంది. ప్రధాని సూచన మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఐటీ రంగంలో ఈ విధానం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై



ప్రాథమిక అంచనాలు వెలువడ్డాయి. నగరంలోని మొత్తం ఐటీ ఉద్యోగులలో కనీసం సగం మంది, అంటే సుమారు 4.5 లక్షల మంది వారానికి కేవలం మూడు రోజులు ఇంటి నుండి పని చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల నెలకు దాదాపు 140 కోట్ల రూపాయల విలువైన ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అంచనా. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇలా ఒక్కో నగరాన్ని తీసుకుంటే గణనీయమైన మార్పులు ఉంటాయని అంటున్నారు. కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం విజయవంతంగా అమలు జరిగినప్పటికీ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద కంపెనీలు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా, కొన్ని చిన్న స్థాయి సంస్థలు మాత్రం ఈ విధానం వల్ల తమ ఉత్పాదకత దెబ్బతింటుందని లేదా ఇతర నష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు. కేవలం వర్క్ ఫ్రమ్ హోమ్ మాత్రమే కాకుండా, పెట్రోల్ , డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం కూడా అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి నుండే పని చేయడం వల్ల ఇంధన దిగుమతులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ పెరగడానికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఈ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానం ఒక కీలక మలుపు కానుంది. ఇకపోతే ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ఐటి కంపెనీలు కుదింపు మోజులో పడ్డాయి. ఎడాపెడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా 30,000 మంది ఉద్యోగులను తొలగించిన అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్.. తాజాగా మరో షాకిచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్‌ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి పలు ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ పక్రియ ద్వారా విద్యార్థులకు జారీ చేసిన జాబ్ ఆఫర్ లెటర్లను, ప్రీ-ప్లేసమెంట్ ఆఫర్ల (పీపీఓ)ను కంపెనీ రద్దు చేసింది. ఒరాకిల్ తాజా నిర్ణయంతో ప్రభావితమైన కాలేజీల్లో ఎన్‌ఐటీ వరంగల్, వీఎన్‌ఐటీ నాగ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ బీహెచ్‌యూ కూడా ఉన్నాయి. ఆఫర్ లెటర్ల రద్దు విషయాన్ని కంపెనీ ఈ వారంలోనే విద్యార్థులకు వెల్లడించింది. దాంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎందుకంటే, చాలావరకు ఇంజనీరింగ్ కాలేజీలు ప్రాంగణ నియామకాల విషయంలో ఒక విద్యార్థి- ఒక ఉద్యోగం విధానాన్ని అనుసరిస్తున్నాయి. అంటే, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పక్రియలో ఒక కంపెనీ నుంచి జాబ్ ఆఫర్ అందుకున్న విద్యార్థికి ఇతర కంపెనీల ఆఫర్లను దక్కించుకునే అవకాశం ఉండదు. దాంతో ఒరాకిల్ ఆఫర్ కోల్పోయిన వారిప్పుడు కొత్త ఉద్యోగం కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన సిస్కో కూడా భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బంది సంఖ్యను దాదాపు 4,000 మేర తగ్గించుకునే ఆలోచనలో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభావిత సిబ్బందికి నేరుగా తెలియజేయడం జరుగుతుందని కంపెనీ పేర్కొంది. సిస్కో కూడా తన పెట్టుబడులను కృత్రిమ మేధ (ఏఐ)తో పాటు వేగంగా వృద్ధి చెందుతున్న ఇతర విభాగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నాల్లో ఉంది. మైక్రోసాఫ్ట్‌పరమైన వృత్తి నిపుణుల సోషల్ నెట్‌వర్కింగ్ ఎ÷-లాట్‌ఫామ్ లింక్డ్‌ఇన్ సైతం ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. వృద్ధి చెందుతున్న విభాగాలపై దృష్టిపెట్టేందుకు సిబ్బంది పునర్వ్యవస్థీకరించాలను కుంటున్న కంపెనీ.. అందులో భాగంగా 5 శాతం ఉద్యోగాలకు కోత పెట్టాలనుకుంటోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. లింక్డ్‌ఇన్‌లో ప్రపంచవ్యాప్తంగా 17,500 ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తంగా ట్రంప్ పెట్టిన కుంపటి ఇప్పట్లో చల్లారేలా లేదు. ప్రపంచ ఆర్థిక స్థితిని ఎంతగా దిగజారుస్తుందో ఇప్పుడే చెప్పలేం. భారత్ ఆర్థిక వ్యవస్థపై మాత్రం తీవ్ర ప్రభావం పడడం ఖాయమని చెప్పవచ్చు.

# ఖమ్మం విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకురావాలి

### రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా తీర్చిదిద్దాలి
### రోటరీ నగర్ విజయ డెయిరీకి మరమ్మతులు
### అన్ని హంగులతో ఆధునికరణ
### ఖమ్మం జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం విజయ డెయిరీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని, రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా నిలిచేలా సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రోటరీ నగర్‌లో ఉన్న విజయ డెయిరీ భవనానికి తక్షణ మరమ్మతులు చేపట్టి, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. శనివారంసచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంత్రి పాడి పరిశ్రమ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఖమ్మం జిల్లాలో పాల ఉత్పత్తి, సేకరణ, రైతులకు లభించే మద్దతు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

**ఉమ్మడి రాష్ట్రంలో విజయ డెయిరీ వైభవం...**

ఉమ్మడి రాష్ట్ర కాలంలో విజయ డెయిరీ రోజుకు పదివేల లీటర్ల పాల సేకరణతో కళకళలాడేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు. రైతులకు నమ్మకమైన సంస్థగా నిలిచిన విజయ డెయిరీ మళ్లీ అదే స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమకు అపార అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతుల్లో విశ్వాసం పెంపొందించేలా పారదర్శక విధానాలు అమలు చేయాలని



అధికారులను ఆదేశించారు.

**ఖమ్మం డెయిరీ ఆధునీకరణపై మంత్రి దృష్టి**

ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. సమర్థులైన అధికారులు రైతుల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పాల సేకరణ వ్యవస్థను బలోపేతం చేయడం, పాల రవాణా మార్గాలను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించడం, మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాడి పరిశ్రమకు కొత్త ఊపిరి పోయాలని అభిప్రాయపడ్డారు.

**మహిళా సాధికారతతో పాడి పరిశ్రమకు బలం...**

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పాల సేకరణను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సూచించారు. పాడి రైతులకు అవసరమైన బ్యాంకు రుణాలు అందేలా అధికారులు సమన్వయం చేయాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముల్కనూర్ డెయిరీ అభివృద్ధి నమూనాను వివరించగా మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముల్కనూర్ నమూనాను మించి ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పాల ఉత్పత్తి పెంపుకు కార్యాచరణ...**

జిల్లాలో పశువుల సంఖ్యను పెంచడం ద్వారా పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. పాల ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు మెరుగైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**రైతుల విశ్వాసమే విజయ డెయిరీ బలం...**

మంత్రి ఆలోచనలకు అనుగుణంగా విజయ డెయిరీ ఇప్పటికే అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసిందని చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన పాల సేకరణకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, అత్యంత పారదర్శకంగా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, సహకార శాఖ రిజిస్ట్రార్ రాహుల్ రాజ్, విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్రీయ విద్యాలయం స్థలం ఏర్పాటు చేయాలని బిజెపి ఆందోళన ధర్నా

### - బీజేపీ ఆందోళనతో ఉద్రిక్తంగా మారిన తహసీల్ చౌరస్తా
### - మహిళా నాయకురాలు భోగ శ్రావణిని ఈడ్చుకెళ్లిన పోలీసులు
### - బీజేపీ కార్యకర్తల్లో ఆగ్రహం

**జగిత్యాల మే 16 (అక్షర కలం)**

జిల్లా కేంద్రంలో శనివారం రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్రీయ విద్యాలయానికి స్థలం



కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నెల 18న నిర్వహించనున్న ఎంపీ ధర్మపురి అరవింద్ ధర్మదీక్షకు పోలీసులు అనుమతులు నిరాకరించడంతో బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భోగ శ్రావణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. "జగిత్యాల విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయం అవసరం" అంటూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ప్రభుత్వం కావాలనే కేంద్రీయ విద్యాలయ ఏర్పాటును అడ్డుకుంటోందని ఆరోపించారు. ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో పోలీసులు భారీగా మోహరించి నిరసనకారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో డాక్టర్ భోగ శ్రావణితో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని ఈడ్చుకెళ్లారు. మహిళా నాయకురాలు అని కూడా చూడకుండా పోలీసులు వ్యవహరించారంటూ బీజేపీ శ్రేణులు మండిపడ్డాయి. పోలీసులు ఈడ్చుకెళ్లే సమయంలో జరిగిన తోపులాటలో డాక్టర్ భోగ శ్రావణికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. ఆమెను అదుపులోకి తీసుకెళ్తున్న దృశ్యాలు అక్కడ ఉద్రిక్తతను మరింత పెంచాయి. తమ నాయకురాలిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



అనంతరం డాక్టర్ భోగ శ్రావణితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా బీజేపీ కార్యకర్తలు ఆందోళన కొనసాగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ, "జగిత్యాల యువతకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో మేము పోరాటం చేస్తున్నాం. ధర్మదీక్షకు అనుమతి ఇవ్వకుండా ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది. పోలీసులు బలప్రయోగంతో ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారు. అయినా మా పోరాటం ఆగదు" అని హెచ్చరించారు. జగిత్యాలలో చోటుచేసుకున్న ఈ ఘటనతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కేంద్రీయ విద్యాలయం అంశం జిల్లాలో ప్రధాన రాజకీయ చర్చగా మారింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విశ్వవిద్యాలయం కోసం పోరాటం ఆగదు

### -- అక్రమ అరెస్టులను ఖండించిన బీజేపీ నేతలు

**రాయికల్ మే16 (అక్షర కలం):**

ఇందూరు పార్లమెంట్ పరిధిలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం చేపట్టనున్న "ధర్మ దీక్ష"కు సభాస్థలిని కేటాయించకుండా ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ధర్మ దీక్షకు సిద్ధమైన కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని వారు ఖండించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయానికి భూమి కేటాయించకుండా ఇందూరు పార్లమెంట్ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, రాష్ట్ర మంత్రివర్గం మరియు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలను దూరం చేసే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు."ఎన్ని అరెస్టులు చేసినా విద్యార్థుల భవిష్యత్తు కోసం సాగుతున్న ఉద్యమం ఆగదు. ధర్మ దీక్షకు స్థలం కోసం పోరాడి సాధించుకుంటాం. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు, యువత గట్టిగా బుద్ధి చెబుతారు" అని నాయకులు హెచ్చరించారు. ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ పట్టణ అధ్యక్షుడు కూర్మ మల్లారెడ్డి, ఫ్లోర్ లీడర్ చిన్న ధర్మపురి, కౌన్సిల్ సభ్యులు పుర్రె శ్రీధర్, కునరపు భూమేష్, వేముల రాము, అల్లే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు సెంటర్ ను సందర్శించి పలు సూచనలు చేసిన ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

### కొనుగోలు సెంటర్ లో రాజకీయం చేయొద్దు
### పారదర్శకంగా కొనుగోలు చేపట్టాలి

**అక్షర కలం సిద్దిపేట మే 16:**

ఈ రోజు చిన్నకోడూరు మండల్ కిష్టాపూర్ గ్రామా ఐకేపీ వడ్లకొనుగోలు సెంటర్ ను ఏఎంసి



చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని కొనుగోలు సెంటర్లో ఎలాంటి రాజకీయాలు చేయకుండా పారదర్శకంగా కొనుగోలు జరిగేవిధంగా చూడాలని సంబందితా సెంటర్ ఇంచార్జ్ లు సీసీ, సి ఏ లను అదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సందేబోయిన పర్శరాం,సి సి వైకుంఠం , అల్లీపూర్ ఉపసర్పంచ్ కొలనుపాక శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఉడుత జయంత్, సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉడుత ప్రశాంత్ గ్రామస్థులు ఐలయ్య,పర్శరాములు,స్వామి,రైతులు ఐకేపీ సి ఏ లు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# కోహ్లీ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్: కృనాల్ పాండ్యా

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీపై ఆ జట్టు ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్ అని కొనియాడాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 2 వికెట్లతో స్టన్నింగ్ విక్టరీ అందుకుంది.కృనాల్ పాండ్యా(46 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 73) అద్భుతమైన హాఫ్ సెంచరీతో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ ఆర్‌సీబీని కృనాల్ ఆదుకున్నాడు.ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న కృనాల్ పాండ్యా గతేడాది కూడా ఈ తరహా మ్యాచ్ ఒకటి ఆడినట్లు గుర్తు చేసుకున్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో తనకు అండగా విరాట్ కోహ్లీ ఉన్నాడని గుర్తు చేసుకున్నాడు. టీమిండియాకు ఆడటమే తన లక్ష్యమని, అందుకోసం తీవ్రంగా కష్టపడుతున్నానని చెప్పుకొచ్చాడు.' గతేడాది కూడా మాకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పుడు మేం 25 పరుగులకే 3 వికెట్లు కోల్పోయాం. అప్పుడు కూడా నేనే బ్యాటింగ్‌కు వచ్చాను. కానీ ఆ మ్యాచ్‌లో నా ముందు ఒక '+ూూ' నిలబడి ఉన్నాడు. అతని పేరే విరాట్ కోహ్లీ. విరాట్ కోహ్లీ మరో ఎండ్‌లో ఉన్నప్పుడు పనులు చాలా సులువు అవుతాయి. అతను మైదానంలోకి తీసుకువచ్చే ఆరా, శక్తి మరేదానితోనూ సరితూగవు. ఈ మ్యాచ్‌లో నేను కండరాల నొప్పులతో బాధపడ్డాను. ఆ నొప్పులు కాలి పిక్కల దగ్గర మొదలై తొడ కండరాలు, గ్లూట్స్ వరకు వ్యాపించాయి. నా రెండు కాళ్లు తిమ్మిర్లు పట్టేశాయి. కానీ నేను మాత్రం ఏది ఏమైనా.. మైదానం వీడకూడదని అనుకున్నాను. ఆ నొప్పిని భరిస్తూనే నా జట్టు కోసం పోరాడాలని, నా వంతు సహకారం అందించాలని నిశ్చయించుకున్నా. నేను గతంలోనే చెప్పాను. నాకు ఆరేడేళ్ల వయసున్నప్పటి నుంచే దేశం కోసం ఆడాలనేది నా మొదటి కల. అందులో ఎలాంటి మార్పు లేదు. నా 100 శాతం లక్ష్యం మళ్లీ భారత్ తరపున ఆడటమే. వచ్చే ఏడాది 2027 ప్రపంచకప్ రాబోతోంది. కాబట్టి నా ప్రయత్నం నేను చేస్తాను.'అని కృనాల్ పాండ్యా చెప్పుకొచ్చాడు.








# ఒత్తిడి మా వరుస ఓటములకు కారణం

## పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్

సొంత ప్రతిభను నమ్మకపోవడం, ఒత్తిడిని అధిగమించకపోవడం తమ వరుస ఓటములకు కారణమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఐపీఎల్ వంటి టోర్నీల్లో ఓటములు సహజమని, కానీ ఎంత త్వరగా పుంజుకుంటామనేదే ముఖ్యమని శ్రేయస్ అయ్యర్ అన్నాడు. టాస్ సందర్భంగా మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. ధర్మశాల పిచ్ ఎలా ఉంటుందో ఆడే వరకు తెలియదన్నాడు. 'నిజాయితీగా చెప్పాలంటే.. ఈ వికెట్ మీద ఆడితే తప్ప ఇది ఎలా స్పందిస్తుందో నాకు తెలియదు. కాబట్టి ఏ పరిస్థితి ఎదురైనా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం ముఖ్యం. వ్యక్తిగతంగా.. పాయింట్స్ టేబుల్ గురించి ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు.ఈ సీజన్ అంతా మనం పాటిస్తున్న చిన్న చిన్న విషయాలపై దృష్టి పెట్టాలి. మనపై మనకు నమ్మకం ఉండాలి. ప్రతీ ఆటగాడు మ్యాచ్‌లు గెలిపించే బాధ్యతను తీసుకోవాలి. గత రెండు మ్యాచ్‌ల్లో మా జట్టులో లోపించింది ఏంటంటే.. సొంత ప్రతిభను నమ్మకపోవడం, ఒత్తిడిని అధిగమించలేకపోవడం. ఈ టోర్నీలో ఎత్తుపల్లాలు సహజం. కానీ మనం ఎంత త్వరగా పుంజుకుని అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తామన్నదే ముఖ్యం. లాకీ ఫెర్గూసన్‌కు చిన్న గాయం కావడంతో అతని స్థానంలో బెన్ ద్వార్షుయిస్ జట్టులోకి వచ్చాడు.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు. టాస్ గెలిచిన అక్షర్ పటేల్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ గురించి తెలుసుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. మాకు ప్రస్తుతం కలిసి వస్తున్న ఏకైక విషయం టాస్ గెలవడం. 12 మ్యాచ్‌ల్లో 9 సార్లు టాస్ గెలిచాం. ప్రస్తుతం మా పరిస్థితి చాలా క్లిష్టంగా మారింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో కీలక సమయాల్లో మేం వెనుకంజలో నిలిచాం. అలాగని మేం మరీ దారుణమైన క్రికెట్ ఆడలేదు.ప్లే ఆఫ్స్ చేరడానికి మాకు అవకాశాలు ఉన్నాయి. కానీ మేం దాని గురించి ఆలోచించడం లేదు. మా ఆటను మేం ఆడాలనుకుంటు న్నాం. ఇతరులపై ఆధారపడకుండా.. మాదైన శైలిలో క్రికెట్ ఆడాలనుకుంటున్నాం. ఫలితం ఏదైనా సరే ఒక జట్టుగా స్వీకరిస్తాం. గెలిచినప్పుడు మేం ఎంజాయ్ చేస్తం.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA



# కురుప్ప విడుదలకు ముందే ఇబ్బందులు

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో కూడా పలు థియేటర్లలో మార్నింగ్ షోలు క్యాన్సిల్ అయ్యాయి. మ్యాట్నీ షోల బుకింగ్స్ కూడా రద్దు చేసినట్లు సమాచారం. ఓవర్సీస్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అమెరికాలో ప్రీమియర్ షోలు నిలిపివేయడంతో పాటు, వీకెండ్ బుకింగ్స్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. దీంతో సినిమా రిలీజ్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాలపై నిర్మాత ఎస్ఆర్ ప్రభు సోషల్ మీడియాలో స్పందించారు. 'అనివార్య కారణాల వల్ల ఉదయం 9 గంటల ప్రదర్శనలు రద్దు చేయబడ్డాయి. అందరికీ మా హృదయపూర్వక క్షమాపణలు' అంటూ ట్వీట్ చేశారు. అయితే తదుపరి షోలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్న విషయంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమాకు సంబంధించి నిర్మాతల పాత బకాయిలే ప్రస్తుతం సమస్యలకు కారణమయ్యాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# మైసా కోసం రష్మిక ప్రత్యేక ట్రైనింగ్

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

# విరోష్ జోడీ..యాడ్‌కు విశేష స్పందన

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడీ మరోసారి సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. అభిమానులు ప్రేమగా 'విరోష్' అని పిలుచుకునే ఈ జంట తాజాగా కలిసి చేసిన ఎయిర్‌బీఎన్‌బీ కపుల్ యాడ్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో రికార్డు స్థాయిలో స్పందన అందుకుంటోంది. ఈ యాడ్ పోస్టుకు ఇప్పటికే 9.1 మిలియన్లకు పైగా లైక్స్ రావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక లైక్స్ సాధించిన యాడ్ పోస్టుల్లో ఇది రెండో స్థానంలో నిలిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. మొదటి స్థానంలో కూడా విజయ్-రష్మిక జంటే ఉండటం అభిమానులను మరింత ఆనందం కలిగిస్తుంది. గతంలో ఈ జంట కలిసి చేసిన మాన్యవార్ వెడ్డింగ్ క్యాంపెయిన్ యాడ్ సోషల్ మీడియాలో భారీ రికార్డులు సృష్టించింది. ఆ యాడ్ పోస్టుకు 11.5 మిలియన్లకు పైగా లైక్స్ రావడంతో పాటు 100 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కాయి. అప్పట్లో అది సోషల్ మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కలిసి చేసిన లూయిస్ విట్టన్ యాడ్ పోస్టులతో పోలిస్తే.. విజయ్-రష్మిక యాడ్స్‌కు ఎక్కువ రెస్పాన్స్ రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థాయి స్పందన రావడానికి ప్రధాన కారణం వీరిద్దరికీ ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రంలో నటిస్తున్నారు. అలాగే దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'లో రష్మిక మందన్నతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అల్లందేవిచెరువు పల్లె దవాఖానకు వైద్యుడిని నియమించాలి

## సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

అక్షర కలం,(చౌటుప్పల్):



సంస్థాన్ నారాయణపురం మండలంలోని అల్లందేవిచెరువు గ్రామంలో పల్లె దవాఖానలో వైద్య సేవలు సక్రమంగా అందించేందుకు వైద్యుడిని నియమించాలని గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ మండల వైద్యాధికారి రవీనా కి వినతిపత్రం అందజేశారు.గ్రామ ప్రజలు ప్రస్తుతం వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని,ముఖ్యంగా వృద్ధులు,గర్భిణీలు,చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ వివరించారు.గ్రామానికి క్రమం తప్పకుండా వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రవీనా సానుకూలంగా స్పందించి,పై అధికారులతో మాట్లాడి అల్లందేవిచెరువు గ్రామానికి వారానికి కనీసం రెండుసార్లు వైద్యుడిని పంపించి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు: ఉడుతలపల్లి సర్పంచ్ కావలి శివాని సురేష్

## గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధానికి పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం



అక్షరకలం, చండూరు

ఉడుతలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ గ్రామ పాలకవర్గం ఒక కీలక తీర్మానం చేసింది. గ్రామంలోని ఎంతోమంది మద్యం మహమ్మారికి బానిసై, కుటుంబాలను రోడ్డున పడేస్తూ, భార్యాపిల్లలు, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న ఉదంతాలను అరికట్టేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ కావలి శివాని సురేష్ స్పష్టం చేశారు. మునుగోడు శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు గత కొంతకాలంగా బెల్ట్ షాపుల నిర్మూలన కోసం చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నామని, గ్రామస్తులంతా పెద్ద మనసుతో అర్థం చేసుకుని ఈ ఆశయానికి సహకరించాలని ఆమె కోరారు. నిబంధనలు ఉల్లంఘించి బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శంకర్, ఉప సర్పంచ్ సిలుముల రజిత భీమయ్య, మరియు వార్డు సభ్యులు బుషిపాక సరిత శంకర్, గంట అరవింద్, కావలి అశోక్, భూషిపాక వీర ప్రకాష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలని సిపిఐ రాస్తారోకో

అక్షర కలం : చిట్యాల

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో చిట్యాల కనకదుర్గమ్మ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ అమెరికా, ఇరాన్ యుద్ధం మూలంగా దేశంలో చమురు ధరలు పెంచమని చెప్పిన నరేంద్ర మోడీ



ప్రభుత్వం ఉత్తరాది ఎన్నికలు అయిపోగానే ధరలు పెంచి ప్రజలను మోసం చేయడం జరిగిందన్నారు. మూడోసారి అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశీయంగా చమురు నిక్షేపాలను కనుగొనడంలోనూ, వెలికితీయడంలోనూ విఫలం అయిందన్నారు. చమురు ధరలు పెరగడం వల్ల ప్రజలకునిత్యవసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బోడిగ సైదులు, సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, సిపిఐ మండల నాయకులు దేశగాని బాలరాజు, బోలుగురు లింగయ్య, ఎస్కె షరీఫ్, పసుల దేవేందర్, ఎస్.కె నజీర్, ఏళ్ల రవి జోగు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్య తో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షర కలం







ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో "విద్యా విజయోత్సవం 2025-26" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా టీచర్స్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి అనేది జీవితంలో ఎదిగేందుకు మొదటి మెట్టు అని, ఇంతటితో విద్యార్థులు తమ కష్టాన్ని ఆపకుండా ఇంకా కష్టపడి జీవితంలో చదివి భవిష్యత్తులో ఒక గౌరవప్రదమైన అవకాశం పొందాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి మంచి విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. జిల్లాలో ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన ఉత్తీర్ణత ఫలితాలు రికార్డు స్థాయిలో జిల్లా, మండల స్థాయిలో సాధించినందుకు విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోనే అధికంగా జిల్లాలో 98.30% శాతం ఉత్తీర్ణత సాధించారని, ప్రైవేట్ పాఠశాలల్లో 500 పై బడినవారు తక్కువ సంఖ్యలో ఉన్నారని అదే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల సంఖ్య ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువగా ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో విద్యారంగంలో అనేక కొత్త మార్పుల కొరకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టనుందని, విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు. విద్యారంగంలో మార్పులు తేవడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, పబ్లిక్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గతంలో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు , రెసిడెన్షియల్ హాస్టల్స్ ఎక్కువ సంఖ్యలో పేద విద్యార్థులు చదువుకునేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రీ ప్రైమరీ, ఇంగ్లీష్ మీడియం వంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఒక లీడర్ షిప్ గా తీసుకొని ముందుకు పోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించే తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య కారణమైన, ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం క్యాష్ అవార్డ్స్ తో పాటు తల్లిదండ్రులను సన్మానం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మన జిల్లాలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులే కాకుండా మండల స్థాయి 1,2,3 వ టాపర్ విద్యార్థులను కూడా ఎంపిక చేసి వారిని, వారి తల్లిదండ్రులను సన్మానించాలని విద్యాశాఖ వినూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన, మౌలిక సదుపాయాలు, సన్న బియ్యం , మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఉత్తీర్ణత కనబరిచిన విద్యార్థుల ఫోటోలను కరపత్రాలపై ప్రచురించి ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విషయం ప్రతి ఒక్క తల్లిదండ్రులకు, విద్యార్థులకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. జూన్ 2 నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థుల జ్ఞాపకశక్తిని మెరుగు పరిచేందుకు ఉదయం అల్పాహారం అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి పాఠ్య , నోట్ పుస్తకాలు, షూ , స్కూల్ యూనిఫామ్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తారని అన్నారు. విద్యార్థులు పదో తరగతి ఫలితాలు ఒక ఇన్స్పిరేషన్ గా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని కలెక్టర్ కోరారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.10 వేల క్యాష్ అవార్డులు అందించి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. తదుపరి మండల స్థాయిలో మండలానికి 3 టాపర్లను ఎంపిక చేసిన 51 మంది విద్యార్థిని, విద్యార్థులను శాలువా మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.

తదుపరి ప్రభుత్వ పాఠశాలల్లో 90% శాతం పైన ఫేస్ రికగ్నైజేషన్ కనబరిచిన ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, టీజీవో అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో యువకుని మృతి

## హత్య జరిగిన ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహా

అక్షరకలం కోదాడ



కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిది గణపవరం గ్రామ శివారులో యువకుని మృతుదేహం పడి ఉన్నదని సమాచారం తో కోదాడ రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించారు. మృతుడు గణపవరం గ్రామానికి చెందిన బల్గూరి గణేష్ గా గుర్తించడం జరిగినది. యువకుని హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పి నరసింహా, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి తో కలిసి పరిశీలించారు. మృతుని వివరాలను స్థానికులను అడిగి పోలీసు అధికారులను తెలుసుకున్నారు. హత్య గల కారణాలను ఛేదించి నేరానికి పాల్పడ్డ వారిని త్వరితగతిన పట్టుకోవాలని స్థానిక పోలీసులను ఎస్పీ ఆదేశించారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి తెలిపినారు. ఘటన స్థలంలో క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం, డాగ్ స్క్వాడ్ టీం సిబ్బంది ఘటనాస్థలంలో ఆధారాలను సేకరించారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేసి త్వరితగతిన కేసు ఛేదించి నేరస్థులను పట్టుకుంటాం అని ఎస్పి తెలిపారు. ఎస్పి వెంట కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్ఐ లు నవీన్, పరమేష్, గోపాల్, క్లూస్ టీమ్ సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కరించాలి

అక్షరకలం కోదాడ

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి అని వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు వెలది పద్మావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో నీ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యదర్శి అవినాష్ కి వినతి పత్రం అందించి మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అన్నారు.వెంటనే కూలి డబ్బులు అందించాలని పొద్దున ఫోటో సాయంత్రం ఫోటో రద్దు చేయాలని పని ప్రదేశాలలో త్రాగు నీరు, టెంట్, మెడికల్ కిట్లు సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా వి బి జి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని





కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య, మెట్లు అనురాధ, మమత, నాగరాజు, విజయలక్ష్మి, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 16:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర



సవరణ కార్యక్రమం అమలు చేయుటకు కార్యాచరణ విడుదల చేసిందని, ఇందులో భాగంగా జూన్ 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సంబంధిత సిబ్బందికి, అధికారులకు శిక్షణ, ఎన్యూమరేషన్ ఫారం ప్రింటింగ్ తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జూన్ 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం, ఫారం పూర్తి చేసిన తర్వాత తిరిగి తీసుకోవడం జరుగుతుందని, జూలై 24వ తేదీ లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయడం జరుగుతుందని, జూలై 31వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందని, జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, జూలై 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాల పరిష్కరణ, అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం మొదలయ్యే నాటికి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఉండాలని తెలిపారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# పశువులను దొంగతనం చేసిన ముగ్గురు వ్యక్తులు అరెస్ట్, రిమాండ్ కు తరలింపు




యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లాలో సంచరిస్తూ పలువురు రైతుల వ్యవసాయ బావుల వద్ద పశువులను దొంగిలించి, గజ్వేల్ ప్రాంతంలో పశువులను అమ్ముతుండగా భువనగిరి రూరల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. శనివారం వారిని విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. అనంతరం పశువుల దొంగలను రిమాండ్ కు తరలించారు.

మే 12 న బొల్లేపల్లి గ్రామానికి చెందిన గొర్ల సత్తయ్య s/o శ్రీ భాషయ్య బర్రె ను, మే 13న పిన్నిశేటి భగవంత్ రెడ్డి s/o శ్రీ లేట్ ముత్యం రెడ్డి కి చెందిన మరొక బర్రె ను దొంగతనం చేసినట్లు (1) షేక్ మహబూబ్ తండ్రి నన్నేసాబ్, తాజ్ పూర్, మండలం భువనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా (2) పోతిరెడ్డి మల్లారెడ్డి తండ్రి ముత్యం రెడ్డి, చిన్న లక్ష్మా పురం, మండలం తుర్కపల్లి,యాదాద్రి భువనగిరి జిల్లా (3) ధరావత్ హట్టు తండ్రి జగన్, గ్రామం. తుర్కపల్లి మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా. వీరిలో మహబూబ్ అనే వ్యక్తి కర్కపట్ల లోని ఒక ప్రైవేటు కంపనిలో పని చేస్తూ, అదే కంపెనీ లో పని చేస్తున్న పోతిరెడ్డి మల్లారెడ్డి తో పరిచయం పెంచుకొని, వీరిద్ధరు కలిసి బర్ల దొంగతనం చేయాలని నిర్ణయించుకొని, దొంగతనం చేసిన బర్లను వీరికి తెలిసిన నాగాయపల్లి తాండకు చెందిన బర్ల వ్యాపారి ధరావత్ హట్టు కి అమ్మాలని నిర్ణయించుకొని, ఇట్టి విషయాన్ని హట్టు కి తెలపగా అతను సరే అని చెప్పగా, వారిద్దరూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామాలలో సంచరిస్తూ, మొదటగా జనవరి నెలలో బీబీనగర్ మండలం గూడూరు గ్రామ శివారులో ఒక బర్రె మరియు దూడని, రెండవసారి ఏప్రిల్ నెలలో బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ శివారులో ఒక బర్రెను, మూడవసారి అదే నెలలో బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ శివారులో ఒక బర్రెను, నాలుగోసారి అదే నెలలో బీబీనగర్ గ్రామ శివారులో ఒక బర్రెను, ఐదవసారి మే నెలలో బీబీనగర్ మండలం లోని జమీలాపేట గ్రామ శివారులో ఒక బర్రెను, ఇలా పలు దఫాలుగా బీబీనగర్ మండల పరిధిలో మొత్తం 5 బర్రెలు మరియు ఒక దూడను దొంగతనం చేయగా బీబీనగర్ పి యస్ లో కేసులు నమోదైనాయి. అదే విధంగా మే నెల మొదటి వారంలో వలిగొండ మండలం లోని అర్రూరు గ్రామ శివారులో రెండు బర్రెలను, తరువాత అదే నెలలో వలిగొండ మండలం లోని టేకుల సోమారం గ్రామ శివారులో ఒక బర్రెను, ఇలా పలు దఫాలుగా వలిగొండ మండల పరిధిలో మొత్తం 3 బర్రెలు దొంగతనం చేయగా వలిగొండ పి యస్ లో కేసులు నమోదైనాయి. అదేవిధంగా మే నెల 12 మరియు 13 తేదీలలో భువనగిరి రూరల్ పి యస్ పరిధి లోని బొల్లేపల్లి మరియు నాగిరెడ్డిపల్లి గ్రామాలలో రెండు బర్రెలను దొంగతనం చేశారు. ఇలా మొత్తం పది బర్రెలు మరియు ఒక దూడను దొంగిలించి, పై ముగ్గురు వ్యక్తులు దొంగిలించిన బర్రెలను గజ్వేల్ లో అమ్ముతుండగా మేము వారిని పట్టుబడి చేసి విచారించగా నేరం అంగీకరించారు. నేరస్తుల వద్ద నుండి పది బర్రె లు మరియు ఒక దూడ స్వాధీనం చేసుకోని నేరస్తులను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగింది అని భువనగిరి సబ్ డివిజన్ డిఎస్పి రవీందర్ తెలిపారు. ఈ కేసు లో కృషి చేసిన భువనగిరి రూరల్ ఎస్సై-×× కె. శివ శంకర్ రెడ్డి, క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ నారాయణరెడ్డి, కానిస్టేబుళ్ళు నరేందర్, చెన్నకేశవులు, సీడీ ఆర్ అనాలసిస్ కానిస్టేబుల్ హరీష్, ఇన్వెస్టిగేషన్ లో సహకరించిన స్టేషన్ రైటర్స్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ రెడ్డి, కానిస్టేబుల్ లింగస్వామి ని భువనగిరి సబ్ డివిజన్ డిఎస్ పి రవీందర్ , భువనగిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు , మరియు భువనగిరి రూరల్ ఎస్ హెచ్ ఓ ఎం .అనిల్ కుమార్ లు అభినందిచారు.

# ధాన్యం కొనుగోలు చేయాలంటూ కలెక్టరేట్ ముట్టడికి యత్నం

## పలువురిని అరెస్టు చేసిన రామన్నపేట పోలీసులు

అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

మార్కెట్లలో నెలలు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయకపోవడాన్ని నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ధర్నాకు బయలుదేరిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగంలను పోలీసులు రామన్నపేటలో అరెస్ట్ చేశారు. రైతు సంఘాల పిలుపుమేరకు పెద్ద తుమ్మలగూడెం రైతులతో కలిసి భువనగిరి బయలుదేరుతుండగా, పోలీసులు ఫోన్ లొకేషన్ ట్రాక్ చేసి మరీ తమను బలవంతంగా పీఎస్‌కు తరలించారని, సాయంత్రం 6 గంటలకు విడుదల చేశారని వారు మండిపడ్డారు. రౌడీలను, గూండాలను అరెస్ట్ చేసినట్లుగా రైతుల కోసం పోరాడే వారిని అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ?ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రామన్నపేట మార్కెట్లలో ధాన్యం పోసి రెండు నెలలవుతున్నా కొనేనాథుడు లేక, వర్షాలకు తడిసిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూనే, ఇచ్చిన రైతు డిక్లరేషన్ హామీలను పక్కనబెట్టి రైతులను అరిగోస పెడుతున్నారని ధ్వజమెత్తారు. మార్కెట్లలోని ధాన్యాన్ని వెంటనే ఎలాంటి తరుగు



లేకుండా కొనుగోలు చేయాలి అని. ?లారీలు, హమాలీలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచాలి అని తెలిపారు క్వింటాలుకు ఐదారు కిలోలు కట్ చేస్తున్న రైస్ మిల్లులను సీజ్ చేయాలి. అని ?కాంటా వేసిన 24 గంటల్లోనే రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ?తమ సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించకపోతే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు..

# చదువుతో పాటు కళలు, నైపుణ్యాలు అవసరం

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్' స్కూల్స్

## జూన్ నుండి 'ఉచిత అల్పాహారం'

## రోడ్డు భద్రతపై చిన్నప్పటి నుంచే అవగాహన ఉండాలని సూచన










ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

విద్యార్థులు చదువుతో పాటు, కలలు, చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల ను పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్, క్రాఫ్ట్, కల్చర్ పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, విద్యకు సంబంధించి అనేక పథకాలను తీసుకు వస్తున్నదని, విద్యార్థులకు యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు, మెనూను పెంచడం జరిగిందని, అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కామన్ మేనూను తీసుకురావచ్చి విద్యార్థుల పౌష్టికాహారాన్ని పెంపొందించేందుకు దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఇటీవల ప్రభుత్వం కొత్త పథకాలను ప్రకటించిందని, వచ్చే విద్యా సంవత్సరం జూన్ లో ప్రారంభమైన తర్వాత పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నట్లు ప్రకటించిందని చెప్పారు .అంతేకాక ప్రతి నియోజకవర్గంలో ఒకే చోట 2500 మంది విద్యార్థులు చదువుకునే విధంగా 200 కోట్ల రూపాయలు వెచ్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఈ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకోవచ్చని, చదువుతోపాటు, క్రీడలు, ఇతర అన్ని రకాల నైపుణ్యాలు అభివృద్ధి పరుచుకునేందుకు ఈ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులను పాఠశాలలకు తీసుకువెళ్లే ముందు తల్లిదండ్రులతో పాటు, పిల్లలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే పాఠశాల యాజమాన్యాలు స్కూల్ జోన్లను ఏర్పాటు చేసి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రాష్ట్రప్రభుత్వం రోడ్డు భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై పిల్లలకు అలవాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండ జిల్లాలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జిల్లాకు సంబంధించిన విద్యార్థులు వివిధ రకాల హోదాలలో ఉండటం గమనించాలని, ఈ గొప్పతనం తల్లులకు దక్కుతుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మహిళా సాధికారతకు యూబీఐ కృషి.




జోగులంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి

దేశ సమగ్ర అభివృద్ధి, గ్రామీణ పురోగతి, మహిళా సాధికారతకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని యుబిఐ మహబూబ్నగర్ ప్రాంతీయ హెడ్ వెంకటేశ్వర్లు అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న యూనియన్ తేజస్ ప్రచారం కింద వ్యవసాయ అవుట్ రీచ్ క్యాంప్ లో భాగంగా హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు ఆదేశాల మేరకు శనివారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్వాలలోని జిల్లా మహిళా సమైక్య భవనంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు వ్యవసాయ రుణాలు మొత్తం రూ.5.32 కోట్ల విలువైన చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు బలాన్ని చేకూర్చేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల ప్రాధాన్యతను గుర్తించి రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత వ్యాపారులకు రుణాలు, రైతులకు పంట రుణాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గ్రామీణ నిరుద్యోగ యువత బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ముషాహిదా బేగం, ఏపీడి శ్రీనివాసులు, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రావు, బ్యాంకు గద్వాల మేనేజర్ ముఖేష్, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కళా రంగాల్లోనూ ప్రతిభ చాటాలి.

## సృజనాత్మకంగా ఆలోచిస్తే కళల్లో రాణింపు.

## విద్యా వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జోగులంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి




విద్యార్థులు చదువుతోపాటు కళా రంగాల్లోనూ ప్రతిభ చాటాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో శనివారం ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే కార్యక్రమాలను ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలో రాణించాలన్న సృజనాత్మకతను అలవర్చుకోవాలని, నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలన్నారు. విద్యార్థులతోపాటు పలువురు ఉపాధ్యాయులు తయారుచేసిన క్రాఫ్ట్, ఆర్ట్ వస్తువులు అలంకరణకు, కానుకలుగా ఇచ్చేందుకు కూడా వినియోగించవచ్చన్నారు. విద్యార్థులు నృత్య, నాటక ప్రదర్శనలతో పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయా కళల్లో రాణించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు మైఖేల్, ప్రసాద్, జ్యోతి, కర్రెప్ప, వివిధ మండలాల విద్యాధికారులు, పలువురు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# కృష్ణయ్య సేవలు మరవలేనివి,నిరంతర పోరాట పటిమ కల్గిన నాయకుడు ఆశయాల్లో కొనసా గుదాం ..ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు

జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్మికొద్యమానేత, నిరంతర పోరాట నాయకులు ఏఐటీయూసీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎంబీ కృష్ణయ్య సేవలు మరువలేనివాని అయనపోరాట స్ఫూర్తి ని కార్మికులందరు కొనసాగించాలని ఏఐటీయూసీ గద్వాల జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఎంబి కృష్ణయ్య గారి ఆరవ వర్ధంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కార్మికులకు ఏకష్టం వచ్చిన కృష్ణయ్య ముందుండి కొట్లాడేవారని ఆయన లేనిలోటు పూడ్చులేమని ఆయన యొక్క ఆశయాల కోసం కార్మికులందరూ పోరాడినప్పుడే నిజమైన నివాళి ఇచ్చిన వారమౌతమని ఈసందర్భంగా కార్మికులకు సూచించారు,ఆయన నిర్మించిన కార్మిక సంఘాలను మరింత పటిష్టంగా చేసి పోరాడుదామని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర పాలకులు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా పెట్రోల్ , డీజిల్ ధరలు ఆకాశానికి,కార్మికులు శ్రమజీవుల జీతాలు పాతాళానికి వెళుతున్నాయని దీనికి వ్యతిరేకంగా పోరాటానికి అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు రంగన్న, బైక్ రిక్షా నాయకులు తిమ్మప్ప,ధర్మన్న,నరసింహులు,ప్రభుదాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## స్మారక విద్యా సదస్సును విజయవంతం చేయండి ---డి టి ఎఫ్

**అక్షరకలం నల్గొండ**

కామ్రేడ్ శేషు సార్ 29వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ బకల్వాడ పాఠశాలలో నేడు ఏర్పాటు చేసే స్మారక సదస్సను విజయవంతం చేయాలని డిటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. వెంకటేశం పి. వెంకులు కోరారు.ఈ సదస్సులోతెలంగాణలో విస్తరిస్తున్న మతతత్వ వాదం పై అంబటి నాగయ్య తెలంగాణ విద్యావంతుల రాష్ట్ర అధ్యక్షులు, ఏ. శ్రీనివాస్ రెడ్డి డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డిటిఎఫ్ సామాజిక దృక్పథం అనే అంశాలపై మాట్లాడటం జరుగుతుంది.కావున ఉపాధ్యాయులు, విద్యావంతులు, శేషు సార్ మిత్రులు ఈ సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పెట్రో ధరల పెంపు..ప్రజల నెత్తిన పిడుగు

### ఫామ్‌హౌజ్‌లో ఇద్దరు వృద్ధ మహిళల హత్య

### రంగంలోకి దిగిన పోలీసులు..

**రంగారెడ్డి,**

మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇద్దరు మహిళలను గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా హత్య చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకు గురైన వారి మృతదేహాలను పరిశీలించారు. అయితే, మృతులను తాండూరులో అదృశ్యమైన ఇద్దరు వృద్ధులుగా పోలీసులు గుర్తించారు. వీరి వయసు దాదాపు 60 సంవత్సరాలు ఉంటుందని భావిస్తున్నారు. బాధితులను వికారాబాద్ నుంచి తీసుకొచ్చి ఫామ్‌హౌస్‌లో హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ్ర÷నాన్స్ డబ్బుల విషయంలోనే వీరి హత్య జరిగినట్లు భావిస్తున్నారు. డబ్బు ఇస్తామని పిలిచి అత్యంత దారుణంగా హత్య చేసినట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## తన అభిప్రాయాలను వక్రీకకరించిన ఓ వర్గం మీడియా

### బొద్దింక వ్యాఖ్యలపై సుప్రీం సిజెఐ వివరణ

**న్యూఢిల్లీ,**

ఎలాంటి ఉద్యోగాలు లభించని, ఏ వృత్తిని చేపట్టని కొందరు యువత బొద్దింకల్లా తయారవుతున్నారని, వ్యవస్థపై దాడి చేస్తున్నారంటూ తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వివరణ ఇచ్చారు. తన నోటి మాటలను ఒక వర్గం మీడియా వక్రీకరించిందని, దేశంలోని యువతను విమర్శించినట్టుగా తప్పుగా చిత్రీకరించిందని అన్నారు. తాను దేశ యువతను విమర్శించాననడం పూర్తిగా నిరాధారమని అన్నారు.'ఏ మాత్రం హేతుబద్ధత లేని ఒక కేసు శుక్రవారంనాడు విచారణకు వచ్చినప్పుడు నేను వ్యక్తం చేసిన అభిప్రాయాలను ఒక వర్గం మీడియా తప్పుగా ప్రచారం చేసింది. కొందరు బోగస్ డిగ్రీలతో లీగల్ వృత్తిలోకి వస్తున్న వారిని ఉద్దేశించి మాత్రమే నేను విమర్శించాను. అలాంటి వ్యక్తులు మీడియాలోకి, సామాజిక మాధ్యమాల్లోకి, ఇతర నోబెల్ ప్రొఫెషనల్‌లో చొరబడుతున్నారు. అలాంటి వారిని పరాన్నజీవులుగా అభివర్ణించారు. అంతే కానీ దేశంలోని యువతను విమర్శించినట్టు మీడియాలో కథనాలు రావడం పూర్తిగా నిరాధారం. ఆ వార్తలు నాకు బాధ కలిగించాయి' అని సీజేఐ సూర్యకాంత్ వివరణ ఇచ్చారు. దేశంలోని యువతను చూసి తాను గర్విస్తుంటానని, అభివృద్ధి చెందిన భారతదేశానికి యువత మూలస్తంభాలని సీజేఐ ప్రశంసించారు. ÷ఖనియర్ అడ్వకేట్ హోదా కోరుతూ ఒక న్యాయవాది వేసిన పిటిషన్ సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి ధర్మాసనం ముందుకు శుక్రవారంనాడు విచారణకు వచ్చిన సందర్భంగా పిటిషనర్‌పై సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కొంతమంది పరాన్నజీవులు సమాజంలో ఉన్నారని, వారితో మీరు చేతులు కలుపుతారా అని ప్రస్నించారు. ఫేస్‌బుక్‌లో పిటిషన్ వాడిన భాషను కూడా సీజేఐ ప్రస్తావించారు. ప్రపంచంలో అందరికీ సీనియర్ అడ్వకేట్ హోదా లభించినా, మీకు మాత్రం ఆ అర్హత దక్కదన్నారు. ఢిల్లీ హైకోర్టు మీకు ఆ హోదా ఇచ్చానా, వృత్తిపరమైన ప్రవర్తననచూసి తాము దానిని రద్దు చేస్తామన్నారు. చాలామంది న్యాయవాదుల డిగ్రీల ప్రామాణికతపై తమకు అనుమానాలవు కూడా ఉన్నాయని చెప్పారు. ఈ విషయంలో సీబీఐ విచారణ కోరాలని భావిస్తున్నట్టు చెప్పారు. దీంతో పిటిషనర్ క్షమాపణ చెప్పుకున్నారు. కేసు ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని కోరారు. అందుకు న్యాయస్థానం అనుమతించింది.

## రేపు రాష్ట్రంలోని అన్ని మ్యూజియంలలోకి ఉచిత ప్రవేశం..డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెరిటేజ్

**అక్షరకలం నల్గొండ**

ప్రపంచ మ్యూజియం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మ్యూజియంలు, వారసత్వ కట్టడాలలో సందర్శకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు మహబూబ్‌నగర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెరిటేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ?ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థులలో చారిత్రక, సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ?ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ మ్యూజియంలు, చారిత్రక ప్రదేశాలలో ప్రత్యేక సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మన పూర్వీకుల వైభవాన్ని, చరిత్రను నేటి తరానికి చాటిచెప్పేలా చారిత్రక అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నారు. మ్యూజియంలలో నిర్వహించే ఈ ప్రత్యేక చారిత్రక అవగాహన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. చరిత్రపై ఆసక్తి ఉన్నవారు, పరిశోధకులు, విద్యార్థులు, చరిత్రాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అసిస్టెంట్ డైరెక్టర్ తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**






ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలుకు కార్యాచరణ ప్రణాళిక విడుదల చేసిందన్నారు. ఇందులో భాగంగా జూన్ 15 నుంచి 24వ తేదీ వరకు సంబంధిత సిబ్బంది, అధికారులకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఎన్యూమరేషన్ ఫారాల ముద్రణ తదితర ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, పూర్తి చేసిన ఫారాలను తిరిగి స్వీకరిస్తారని చెప్పారు. జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 28 లోగా వాటిని పరిష్కరించి, అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు వివరించారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభమయ్యేలోపు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1200 మందికి మించి ఓటర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారుల వివరాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, దివ్యాంగ ఓటర్ల నమోదుపై బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి తప్పుడు ప్రచారాన్ని నిరోధించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరైన అడిషనల్ కలెక్టర్ సంగీత మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సిబ్బంది, అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ పాండు, ఆర్డీఓ రాజేందర్, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేటికీ 6.76 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలి

### మిల్లర్లకు కలెక్టర్ చంద్రశేఖర్

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తో కలిసి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులు,రైస్ మిల్ యాజమానులతో ధాన్యం అన్ లోడింగ్ పై సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు 6 లక్షల 76 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశముందని చెప్పారు. ఈ నేపథ్యంలో మిల్లర్లు జాప్యం చేయకుండా ధాన్యాన్ని అన్లోడింగ్ చేయాలని ఆదేశించారు. హమాలీల కొరత లేకుండా చూడాలని, అవసరమైతే సుదూర ప్రాంతాల నుంచి హమాలీలను తీసుకురావాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం 400 లారీల ధాన్యాన్ని మిల్లులలో దించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల ప్రయోజనాల కై అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని, ఖాళీ అయిన ఐకేపీ కేంద్రాల హమాలీలను కూడా అన్లోడింగ్ పనులకు వినియోగించుకోవాలని సూచించారు. ధాన్యం అన్లోడింగ్ అయిన వెంటనే ట్రక్ షీట్లనుతీసుకెళ్లాలని తెలిపారు. రైస్ మిల్లులు,లారీ ట్యాగింగ్ సమస్యలు ఉంటే అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మిర్యాలగూడ లారీ అసోసియేషన్ అదనంగా 50 లారీలను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తరలింపు పూర్తయ్యే వరకు సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చింది. లారీలు, హమాలీల కొరత లేకుండా ధాన్యం రవాణా, అన్లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులకు సూచించారు. లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. మిల్లర్లు ప్రభుత్వం ధాన్యం సేకరణలో ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. మిగిలిన ధాన్యాన్ని 10 రోజుల్లో పూర్తిగా లిఫ్టింగ్ చేయాలని తెలిపారు. మిల్లులకు ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం వెంటనే పరిష్కరిస్తుందని , రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ శాఖలు, మిల్లర్లు, లారీ యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి వెంకటేష్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, పౌర సరఫరాల డిఎం రాంపత్తి నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, మిల్లర్లు గౌరు శ్రీనివాస్, బాబి,నవీన్ శ్రీరామ్, రైస్ మిల్స్ యజమానులు, అధికారులు హాజరయ్యారు.

# ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

### సర్ షెడ్యూల్ ప్రారంభమయ్యేలోగా బూత్ లెవెల్ అధికారుల నియామకాలు పూర్తి కావాలి

### ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష తప్పనిసరి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్ ) కార్యక్రమంలో భాగంగా ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్వోలతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఈఆర్వోలు, అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్ తహసిల్దార్ లతో ఇదే విషయంపై సమీక్షించారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా బి ఎల్ ఓ లు లేని చోట తక్షణమే బిఎల్ఓ లను నియమించాలని, ఎక్కడైనా సూపర్వైజర్లు లేనట్లయితే తమ దృష్టి తీసుకురావాలన్నారు. సర్ షెడ్యూల్ మొదలయ్యేలోగా ఓటరు మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, తప్పనిసరిగామినిట్స్ రికార్డ్ చేయాలని ఆదేశించారు. సాదా బైనామ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. భూభారతి దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని చెప్పారు. అంతకుముందు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సర్ కు సంబంధించిన షెడ్యూల్ విడుదలైనందున షెడ్యూల్ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. దీనికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ముఖ్యులు, ప్రముఖ ఓటర్ల మ్యాపింగ్ ను. మరోసారి తనిఖీ చేసుకోవాలని, ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ధికారులు, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్ తహసిల్దారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు



## విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది

..టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి





సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన విద్యా వారోత్సవాలకు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కళాశాల లో ఆన్లైన్ తరగతుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మానిటర్ లను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. భవిష్యత్తు పై స్పష్టమైన దృష్టి తో ఇప్పటినుండే కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందీగా గురుకుల ఇంటర్ కౌన్సిలింగ్... బి.అరుణకుమారి,



అక్షర కలం / భద్రాచలం

తెలంగాణ గిరిజన సంక్షేమగురుకుల విద్యాలయాలసంస్థసెక్రెటరీసీతాలక్ష్మి, ఆదేశాల మేరకు మరియు ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారిబి.రాహుల్,సూచనల మేరకు ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల గిరిజన గురుకుల విద్యాలయాల ఇంటర్మీడియట్ బాలురమొదటిసంవత్సరంకౌన్సిలింగ్ పగడబందీగా నిర్వహించడం జరిగిందని రీజినల్ కోఆర్డినేటర్ ఖమ్మం రీజియన్ శ్రీమతి బి.అరుణ కుమారి,అన్నారు.శనివారంనాడుభద్రాచలం పట్టణంలోనిగిరిజనసంక్షేమ గురుకులబాలికలకళాశాలలోమొత్తం ఐదు వందల ముప్పై తొమ్మిది సీట్ల గాను ఈరోజుబాలురకౌన్సిలింగ్ నాలుగు వందల ఎనభైమందికివివిధ కళాశాలలోతెలంగాణగిరిజనగురుకులబాలు రకళాశాలకృష్ణసాగర్,తెలంగాణగిరిజనగురుకులబాలురుకళాశాలకిన్నెరసాని,తెలంగాణగిరిజ నగురుకులబాలురకళాశాలదమ్మపేట,తెలంగాణగిరిజనగురుకులబాలురకళాశాలగుండాల,తె లంగాణగిరిజనగురుకులబాలురకళాశాలసింగరేణి,తెలంగాణగిరిజనగురుకులబాలురుకళాశా ల తిరుమలాయపాలెం.ఆరుకళాశాలలో బాలురను కౌన్సెలింగ్ ద్వారా సీట్లుకేటాయించడంజరిగిందనిఅన్నాం^.ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో వివిధకళాశాలకుసంబంధించినప్రిన్సిపాల్సుబిఎల్.నారాయణరావు,జి.హరికృష్ణ,భాస్కర్,ఎందేవ దాస్,రమేష్, సీతారామనాయక్,మరియుభద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి,స్కూల్స్ ప్రిన్సిపాల్,హేమలత,పాల్గొన్నారు వివిధకళాశాలకుసంబంధించినటువంటి లెక్చరర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి.లక్ష్మణ్, ని కలిసిన. ఐటిడిఎ,పిఓ,బి.రాహుల్,

అక్షర కలం / భద్రాచలం



ఆదివాసి గిరిజనమహిళలురైతులకు ఆర్థికంగా చేయూత అందించడానికి ఐటీడీఏఆధ్వర్యంలో ప్రారంభించిన భద్రగిరి మార్ట్ లోనిసేంద్రియ మరియు న్యూట్రిషన్ కు సంబంధించిన నిత్యవసర సరుకులు ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి.లక్ష్మణ్ కుమార్,కు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి బి రాహుల్ అన్నారు.శుక్రవారం నాడు సాయంత్రం హైదరాబాదులోని సచివాలయంలోఇతరమంత్రివర్యులతో కలిసి మహువ ఫ్లవర్ ప్రాజెక్ట్ అమలుపై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వర్క్ షాప్ లోపాల్గొన్న తెలంగాణలోని ఐటీడీఏల ప్రాజెక్టు అధికారులు మరియు గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ఐటీడీఏ పరిధిలోని ప్రతి గిరిజన గ్రామంలో ఇప్పపువ్వు సేకరణ నిలువయూనిట్ల కోసం తీసుకోవలసిన కార్యాచరణ గురించి నిర్వహించిన వర్క్ షాపులో భద్రాచలంఐటీడీఏతరపునపాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనిడెభైఎస్ఎస్సిగ్రూపుమహిళలుమరియుఆదివాసిగిరిజనమహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని తయారుచేసినమిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు,వివిధ రకాల పచ్చళ్ళు, తృణధాన్యాలు, గిరిజన రైతుల నుండి సేకరిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులు,జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తుల సేకరణ మరియు భద్రగిరి మార్ట్ కు సంబంధించిననిత్యవసరసరుకులతో పాటు బుక్లెట్ నుమంత్రివర్యులకు అందించి భద్రగిరి మార్ట్ నిర్వహణ గురించి పూర్తిస్థాయిలో వివరించారు.

# వైభవంగా శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

### నీలం మధు -- కవిత దంపతుల సంకల్పంతో లోక కళ్యాణార్థం నిర్వహణ

### వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా జరిగిన మహోత్సవం

### గోవింద నామస్మరణతో మారుమోగిన వేదుక ప్రాంగణం

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్‌లో ఆధ్యాత్మిక



వాతావరణం నెలకొంది. ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయం మినీ తిరుపతిని తలపించేలా శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ -- కవిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం ఈ మహోత్సవాన్ని నిర్వహించారు.ఫసల్వాది జ్యోతిర్వాస్తు పీఠం మహేశ్వర సిద్ధాంతి శర్మ, భూపతి స్వామి ఆశీస్సులతో సిరిసిల్ల బీటుకూరి నవీన్ ఆచార్య పర్యవేక్షణలో పండిత బృందం వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించింది.కళ్యాణ మహోత్సవం కోసం ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలు, ఆభరణాలతో తీర్చిదిద్దగా, భక్తుల గోవింద నామస్మరణతో పరిసరాలు మారుమోగాయి. ఉదయం నుంచే మంగళ వాయిద్యాలు, వేద పఠనాలతో ప్రాంతమంతా భక్తి పరవశంలో మునిగిపోయింది. నీలం మధు -- కవిత దంపతులు సంప్రదాయబద్ధంగా కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన కార్యక్రమంలో పుణ్యాహవాచనం, విష్వక్సేన ఆరాధన, అంకురార్పణ వంటి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జీలకర్ర-బెల్లం, మాంగల్యధారణ ఘట్టాలు భక్తులను ఆధ్యాత్మికంగా అలరించాయి. స్వామివారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించి దంపతులు తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నీలం



మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీవారి ఆశీస్సులు లభించాలని, పాడిపంటలు పుష్కలంగా పండాలని, ప్రతి ఇంట సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుతూ ఈ మహోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటామని పునరుద్ఘాటించారు. చిట్కుల్, పటాన్‌చెరు, ఇస్నాపూర్, ముత్తంగి తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## ఆదివాసి గర్జన సదస్సు ను జయప్రదం చేయండి... పూనెం. వరప్రసాద్,



అక్షర కలం / భద్రాచలం

ఆదివాసి న్యాయకళాశాలఏర్పాటుకై వాజేడులోజరిగేఆదివాసిగర్జనసదస్సును జయప్రదం చేయండి.జి ఎస్ పి.వర్కింగ్.ప్రెసిడెంట్.పూనెం.వరప్రసాద్,శనివారం నాడు చర్ల మండల కేంద్రంలో జిఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం కలం.శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో జి.ఎస్.పి జిల్లావర్కింగ్.ప్రెసిడెంట్.పూనెం.వరప్రసాద్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని,ఆయన డిమాండ్ చేశారు.న్యాయ కళాశాల వలన ఆదివాసి యువత ఆదివాసి చట్టాలపై ఆదివాసి భూములకు రక్షణగా ఉంటారని,ఆదివాసిట్టాలపై అవగాహన పెంచుకుంటారనిఆయన అన్నారు ఏజెన్సీ ప్రాంతంలోనీచమైన రాజకీయపార్టీలనుబహిష్కరించాలని రాజకీయ పార్టీల వాళ్ళనేఆదివాసి చట్టాలుఅమలుకాకుండాఅడ్డుపడేది రాజకీయ పార్టీలని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలనిమేఇరవైనాలుగో తేదీన న వాజేడు మండల కేంద్రంలో జరగబోయేఆదివాసిగర్జనసదస్సును ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంచేయాలనిఆయనపిలుపునిచ్చారుపార్లమెంటుచట్టాలైన1/70.పిసా చట్టాలను ఏజెన్సీ ప్రాంతంలో వలసగిరిజనేతరులుతూట్లుపొడుస్తున్నారనిఆచట్టాలనురెవెన్యూఅధికారులుఎందుకుఅమలుచేయలేకపోతున్నారనిఆయనసూటి గాప్రశ్నించారు.1/70.పిసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలనిఆయనడిమాండ్ చేశారు ఆదివాసిచట్టాలనుపటిష్టంగా అమలుచేయనిఅధికారులనుమైదాన ప్రాంతానికి వెంటనే బదిలీలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు భద్రాచలం కేంద్రంగాఆదివాసిన్యాయ కళాశాలఏర్పాటుచేయాలనిఆదివాసి ఎమ్మెల్యేలందరూఅసెంబ్లీలోతీర్మానం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు ఈ సమావేశంలో ఇర్ప. నాగేంద్ర బాబు,సప్కా. సాగర్,కోరం. వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మార్కెట్ యార్డ్ లో దళారి వ్యవస్థకు అవకాశమే లేదు.---- ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు.

అక్షర కలం / ఇల్లెందు.



8 మండలాల పరిధిలో గల ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో దళారి వ్యవస్థకు అవకాశమే లేదని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు అన్నారు. శనివారం ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ బానోతు రాంబాబు మాట్లాడుతూ చైర్మన్గా రైతులు తీసుకొచ్చిన పంటలకు కాటా ఇవ్వడం, కావలసిన గోనె సంచులను ఇవ్వడం తప్ప తాను రైతుల పంటను కొని డబ్బులు ఇచ్చే బాధ్యత తనది కాదని పంటలను కొని డబ్బులను ఇప్పించే బాధ్యత చూసేది (పిఎసిఎస్) ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు మాత్రమేనని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రంలోఒక్కొక్క రైతు వద్ద పండిన పంటలో 26 క్వింటాలు మాత్రమే అధికారులు కొనుగోలు చేస్తారని తెలిపారు. ఒకొక్క రైతు సుమారు 20 ఎకరాలలో మొక్కజొన్న ను ఎకరానికి 30 కింటాలు పండిస్తే మొత్తం ఒకే రైతు దగ్గర పండిన పంటను కొనుగోలు కేంద్రం వద్ద మొత్తం పండిన పంటను కొనే అవకాశం లేకపోవడంతో ఎక్కువ పండించిన రైతు పంటను వేయని, తక్కువ పండించిన రైతు వద్ద పట్టాను తీసుకొని రైతు నుండి రైతు మాత్రమే కొనుగోలు కేంద్రం వద్ద తమ పంటను అమ్ముకుంటారు తప్ప దళారులు తక్కువ దరకు కొని లారీలతో మొక్కజొన్న పంటను కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొని అమ్ముకునే వ్యవస్థ అవకాశం లేదని చైర్మన్ బానోతు రాంబాబు తెలిపారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్లో ట్రాన్స్పోర్ట్ అవకాశం మెరుగ్గా లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ లోకి రైతులు తమ పంటను తీసుకొని వస్తే సకాలంలో దిగుమతి ఎగుమతి చేసేందుకు హమాలీలు కొనుగోలు కేంద్రం వద్దకు సకాలంలో రాకుండా సుమారు 80 మంది రావాల్సి చోట 36 మంది హమాలీలు వస్తే సరుకును ట్రాన్స్పోర్ట్ ఎలా అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## లో వోల్టేజ్ సమస్యను తీర్చిన ఇందిరానగర్ సర్పంచ్ పాయం లలిత.

అక్షర కలం / ఇల్లెందు.



మండలంలోని ఇందిరానగర్ జీపి లో ప్రజలు "లో వోల్టేజ్" సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఇందిరానగర్ సర్పంచ్ పాయం లలిత పలు దఫాలుగా కరెంటు అధికారులు సంప్రదించి వినతి పత్రాలు అందిస్తూ కృషి చేయడం మూలంగా ఈరోజు శనివారం విద్యుత్ అధికారులు ఇందిరానగర్ జీపీ లో ట్రాన్సఫర్మ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పాయం లలిత ట్రాన్ఫారంను ప్రారంభించడంతో ప్రజలు సర్పంచ్ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరంట్ ఫోర్మెన్ ప్రసాద్ రావు, లైన్ ఇన్స్పెక్టర్ చలమాయ్య,లైన్ మెన్ నాగరాజు,కాంట్రాక్టర్ శ్రీను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 18, 22వ వార్డులలో ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్.

అక్షర కలం / ఇల్లెందు .



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక ఆదేశాలతో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమం లో భాగంగా శనివారం 18వ, 22వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ విస్తృత పర్యటన నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిలిచిపోయిన,పూర్తికాని లబ్ధిదారుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఎమ్మెల్యే కోరం కనకయ్య లతో సంప్రదించి వారి సలహా సూచనలతో అర్హులైన కుటుంబాలకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని ఆమె తెలిపారు. 22వ వార్డు ఇందిరామ గృహాల పరిశీలన కార్యక్రమం అనంతరం ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్ దంపతులను 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ దంపతుల ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నూతన ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బోళ్ళ సూర్యం, 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ , 18వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ పాబోలు స్వాతి కిరణ్, 20వ వార్డు కౌన్సిలర్డ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి జాఫర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ కుమార్ పాసి,పందిళ్ళ వెంకటేశ్వర్లు, బాధసు సుమన్, ఆలేటి చిన్న,పల్లెర్ల చంద్రశేఖర్,శివాజీ,నాగరాజు, పోట్ల శ్రీను, కోలాపురి ఝాన్సీ, రామన్న, రమేష్,దొరేపల్లి మమత,గంజి శంకర్ రాజు, శ్రీకాంత్,రాజ్ కొండ,సాయి, నాయిని వెంకటేశ్వర్లు, అడగ రమేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

అక్షర కలం/పినపాక.



మణుగూరు ఏరియా మనుగడ, సింగరేణి పరిరక్షణ,జనరల్ అసిస్టెంట్ ట్రైనీల క్రమబద్ధీకరణ,ఈపీ ఆపరేటర్స్ సూటబుల్ జాబ్, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి (ఐఏఎస్)కి, జీఎం కోఆర్డినేషన్ టి. శ్రీనివాస్కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జీ ఎల్ బి కే ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్. డి.నాసర్ పాషా మాట్లాడుతూ,సింగ రేణికే తలమానికంగా వెలుగొందిన మణుగూరు మనుగడ మసక బారుతున్న నేపథ్యంలో,సింగరేణి పరిరక్షణకు చర్యలు చేపడుతూనే పీకే ఓసీ డిప్ సైడ్ గని సింగరేణికే కేటాయించేలా చూడాలని కోరారు. సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకతలలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఓపెన్ కాస్ట్ గనులలో యంత్ర సామర్థ్యం పెంచాలని,అవసరమైన అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగిన భారీ యంత్రాలు కొనుగోలు చేయాలని,యంత్ర విడిభాగాలు అందుబాటులోకి తేవాలని, నిర్వహణ సామర్థ్యం పెంచాలని విజ్ఞప్తి చేశారు.భారీ యంత్రాల అగ్ని ప్రమాద సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

## యువజన కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్



యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్రె నరేష్ కు ఇటీవల సర్జరీ జరిగింది. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కొత్తకాపు శివ సేనా రెడ్డి, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని హుస్నాబాద్లో గల యూత్ కాంగ్రెస్ నాయకులు బర్రె నరేష్ ను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, కార్యకర్తల సంక్షేమమే పార్టీకి రక్షణ అని అన్నారు. బర్రె నరేష్ త్వరగా కోలుకోవాలని, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మేటి పాండు యాదవ్ , యువజన కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, హరినాథ్, ఎనగండ్ల సుధాకర్, ముచ్చాల మనోజ్ కుమార్, చేగూరి బాలు, సునీల్, పాండాల శరత్, బొల్లేపల్లి జానకిరామ్, రామ్, భరత్ పాల్గొన్నారు.

## భారీ మొత్తంలో గంజాయి పట్టివేత




అక్షర కలం,(చౌటుప్పల్):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పంతంగి టోల్గేట్ వద్ద రాచకొండ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్,చౌటుప్పల్ పోలీస్ వారు సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టిఎస్ 07 జిఎమ్ 4617 నకిలీ నెంబర్ ప్లేట్ గల వాహనంలో సుమారు 431 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారని రాజమండ్రి ప్రాంతంలోని రాకేష్ అనే వ్యక్తి వద్ద నుండి గంజాయిని సేకరించి ఉత్తరప్రదేశ్ కు తరలిస్తున్నారని వెల్లడించారు.నిందితులు సలీం, అమన్,లను పోలీస్ వారు పట్టుకోగా అమీరుద్దీన్, ఫిరోజ్, పరారీ లో ఉన్నారని తెలియజేశారు.నిందితుల కోసం కోసం పోలీసు వారు గలింపు చర్యలు చేపట్టారు. ఈ ఆపరేషన్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ వారి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## హైకోర్టు మాజీ న్యాయమూర్తి, మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ గుండ చంద్రయ్య మృతి.. పలువురి సంతాపం

యాదాద్రి భువనగిరి అక్షర కలం



హైకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ( హెచ్ ఆర్ సి ) తొలి చైర్మన్, డాక్టర్ గుండ చంద్రయ్య, అనారోగ్యంతో బాధపడుతూ శనివారం హైదరాబాద్ లో మృతి చెందారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ లోని మహాప్రస్థానం లో జస్టిస్ చంద్రయ్య అంత్యక్రియలు జరుగుతాయని ఆయన బంధువులు తెలిపారు. జస్టిస్ చంద్రయ్య న్యాయమూర్తి గా విశిష్ట సేవలందించారని, ఆయన మృతి తీరని లోటని, ఆయన హైకోర్టు న్యాయమూర్తి గా ఎన్నో విప్లవాత్మక తీర్పులు ఇచ్చారని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి లో గుండ చంద్రయ్యకు ఐలు ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎం డి నిహాల్, సహాయ కార్యదర్శులు శ్రీహరి, సీస శ్రీనివాస్, బొడ్డు కిషన్, పిడుగు ఐలయ్య,జిట్టా భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

## దేవరకొండలో కోతుల పట్టివేత..

### మున్ననూరు అడవులకు తరలింపు

అక్షరకలం దేవరకొండ:

దేవరకొండ పట్టణ ప్రజలను దీర్ఘకాలంగా వేధిస్తున్న కోతుల సమస్య పరిష్కారానికి మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పట్టణంలోని 20 వార్డులలో కోతుల సమస్య తీవ్రరూపం దాల్చడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ తాను చైర్పర్సన్గా ఎన్నికైన మరుసటి రోజు నుంచే కోతుల తరలింపు ప్రక్రియను చేపడతానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే పట్టణంలో 50కి పైగా కోతులను పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తాజాగా శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోతుల బోనులో మరో 15 కోతులు చిక్కాయి. బోనులో పడిన కోతులను మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ స్వయంగా పరిశీలించారు. పట్టణంలో కోతుల బెడద పూర్తిగా తగ్గే వరకు ఈ ముమ్మర శోధన కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఇప్పుడు పట్టుబడిన 15 కోతులను సురక్షితంగా మున్ననూరు ఫారెస్ట్ (అటవీ ప్రాంతం) లోకి తరలించనున్నట్లు ఆమె మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ



ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, కోతుల నిర్వాహకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. కోతుల సమస్య నుండి విముక్తి కలిగిస్తున్నందుకు పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# చండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం...

### --- మన ప్రాంతం మన బాధ్యత పేరుతో బ్రోచర్ విడుదల

### --- ప్రజల మన్ననలు పొందుతున్న చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం


అక్షరకలం,చండూరు

చండూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాడు ఆయన మున్సిపాలిటీ పాలకవర్గం మరియు మున్సిపల్ కమిషనర్ మల్లేశంతో కలిసి శనివారం నాడు 10 అంశాలతో కూడుకున్న " మన ప్రాంతం- మన బాధ్యత" అనే బ్రోచర్లను మున్సిపాలిటీ కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మన ఇంటి నుండి ప్రారంభమైన చిన్నచిన్న అడుగులు... చండూరు మున్సిపాలిటీకి పెద్ద మార్పు అవుతుందని అన్నారు. ప్రజలందరూ బాధ్యతతో మెలగాలని, చండూరు పరిశుభ్రత మరియు అభివృద్ధికై 10 అంశాలను ఈ బ్రోచర్లో వివరించామని, ఇందులో చెప్పిన విధంగా చండూరు అభివృద్ధికై మున్సిపాలిటీలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. మెయిన్ రోడ్డు మీద ఫ్లెక్సీలు ఉండకూడదని, రోడ్డుకిరువైపులా డ్రైనేజీకి బయటి భాగాల్లోనే ఫ్లెక్సీలుపెట్టాలని తెలిపారు. మెయిన్ రోడ్లపై చెత్తను పోయరాదని, చెత్తబుట్టలను వాడి మున్సిపాలిటీ చెత్తను సేకరించే వాహనాలు వచ్చినప్పుడు వేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో పందులు ఉండకుండా



చర్యలు ప్రారంభమయ్యాయని, పెంపకం దారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మెయిన్ రోడ్లపై వ్యాపారం నిర్వహించే తోపుడు బండ్లు డ్రైనేజీ బయట భాగంలో పెట్టుకోవాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వృధాగా ఎక్కడైనా నీరు పోతే మున్సిపాలిటీకి తెలియపరచాలని తెలిపారు. ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరగకుండా ప్లాట్ల యజమానులు చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను వాడకుండా కాగితము మరియు బట్ట సంచులను వాడాలని తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న గృహములకు అనుమతిని తీసుకోవాలని, ఇంటి పన్ను చెల్లించాలని, దుకాణం దారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలన్నారు. ప్రజలను చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వీటితోపాటు ప్రజలు సెల్ ఫోన్ లు మాట్లాడుతూ.. వాహనాలు నడపరాదని, టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రగ్స్ ఎవరైనా వాడుతున్నారని తెలిసే తెలిస్తే పోలీసులకు తెలపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పైన తెలుపబడిన అన్ని అంశాలతో ఉన్న బ్రోచర్లను విడుదల చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. వీటన్నింటిని చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం విజయవంతం చేయుటకు కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే పరిశుభ్రతలో భాగంగా చండూరులోని అన్ని డ్రైనేజీల్లో ప్రతినెలా బ్లీచింగ్ చల్లిస్తున్నామని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నామని, ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయిస్తున్నామని, మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో మంచినీటిని అందిస్తున్నామని, త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, మున్సిపాలిటీని అభివృద్ధిలో పయనింపజేస్తూ, ప్రజల మనలను పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమిషనర్ మల్లేశం, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, సాయిరాం, అరవింద్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## రాచకొండ పర్యాటక ఉత్సవాలు నిర్వహించాలి .. డాక్టర్ కడారు అంజిరెడ్డి





అక్షర కలం,(చౌటుప్పల్):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈనెల 18వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు రాష్ట్ర పర్యాటక వారోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం సంతోషదాయకపరిణామని,హర్షించ తగ్గదని,రాచకొండ చారిత్రక పర్యావరణ పర్యాటక పరి రక్షణ సమితి ప్రధాన సలహా దారులు డాక్టర్ అంజి రెడ్డి కడారు కొనియాడారు.ఈసందర్భంగా విడుదల చేసిన ఒక ప్రకటన లో వారు ఆవేదన వ్యక్తం చేస్తూ,కడు విడ్డూరంగా ఉందని,కనీస అవగాహన లేదా అని పర్యాటక శాఖ ను దుయ్యబట్టారు.గత 12 సంవత్సరాలుగా నిధులు లేకున్నా, ప్రతి ఏటా రాచకొండ పర్యాటక ఉత్సవాలు రాచప్ప సమితి రాచకొండ ఘనంగా నిర్వహిస్తూ వస్తుందని రాచకొండ చారిత్రక పర్యావరణ పర్యాటక పరిరక్షణ సమితి ప్రధాన సలహాదారుడు డాక్టర్ కడారు అంజిరెడ్డి పేర్కొన్నారు.పర్యాటక శాఖ రాచ కొండ ను చారిత్రక అంశం ను దృష్టి పెట్టుకుని రాచకొండను దూరం చేయవద్దని,వారోత్సవాలకు తగిన చర్యలు తీసుకోవాలని,నిధులు నేరుగా విడుదల చేయాలని వారు విన్నవించారు.ఈ కార్యక్రమంలో రాచకొండ ఆచప్ప సమితి కమిటీ, ప్రకృతి ప్రేమికులు,అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ .. సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య

అక్షర కలం,(చౌటుప్పల్):

సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ యందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని వద్దకు వెళ్లి ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నుండి రక్షణకు ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు.అలాగే పంచాయతీ కార్యదర్శి ఎస్.సంతోష,ఆశ వర్కర్ రాచకొండ నాగమణి,ఫీల్డ్ అసిస్టెంట్ కోడూరు రాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలాగే ఉపాధి హామీ పనికి వచ్చే కూలీలందరూ తప్పనిసరిగా ఉదయాన్నే పని వద్దకు వచ్చి ఉదయం ఫోటో,సాయంత్రం రెండో ఫోటో దిగిన తర్వాతనే ఇంటికి వెళ్ళవలసినదిగా అలాగే వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పని చేయవలసినదిగా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు,ప్రజలు తదితరులు,పాల్గొన్నారు.



## మునుగోడులో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యం.. జక్కలి రాజు యాదవ్

అక్షర కలం,(చౌటుప్పల్):

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జక్కలి రాజు యాదవ్ రెండోసారి నియమితులయ్యారు. తనపై నమ్మకంతో మరోసారి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జక్కలి రాజు యాదవ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న అరాచక,మోసపూరిత పాలనకు చరమగీతం పాడతామని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో మునుగోడు గడ్డపై కాషాయ జెండాను రెపరెపలాడించడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో,పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి తెలంగాణ ప్రజల అభ్యున్నతి కోసం ఒక సైనికుడిలా పనిచేస్తానన్నారు.ముఖ్యంగా వెనుకబడిన వర్గాల ఓ.బి.సి సంక్షేమం కోసం,పేదల హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అలుపెరగని పోరాటం చేస్తానని చెప్పారు.పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ,నాయకత్వం అప్పగించిన ప్రతి బాధ్యతను క్రమశిక్షణతో నెరవేరుస్తానని రాజు యాదవ్ పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర



అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు,కి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్,కి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్ కి,డాక్టర్ బూర నర్సయ్య గౌడ్,కి ముఖ్య నేత డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి కి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి కి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధం-- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 16)

భవిష్యత్తు లో వచ్చే ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ ను సిద్ధం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. పర్యావరణ విపత్తులను ఎలా ఎదుర్కోవాలి? ఎలా సన్నద్ధం కావాలని శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని మక్తల్ నియోజక వర్గం కృష్ణానది లో ప్రవాహం పెరిగి వరదలు, వరద ఉధృతి వచ్చే ప్రమాదం ఉంటుందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తు లో ప్రమాదాలు సంభవిస్తే ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఆయా ప్రభుత్వ శాఖలు ఏ విధంగా స్పందించాలి?. తీసుకోవాల్సిన ముందస్తు కార్యాచరణ ఏమిటి అన్నదానిపై చర్చించారు. సమావేశంలో రూపొందించుకున్న కార్య చరణతో ఈ నెల 18 న ఉదయం 8 గంటల నుంచి జిల్లాలోని ఎంపిక చేసిన 7 ప్రాంతాల్లో మాక్ డ్రిల్




చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్ కు ఎలా సిద్ధం కావాలి, డ్రిల్ లో ఏం చేయాలి అనే విషయాలపై కలెక్టర్ అధికారులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. సోమవారం ఉదయం మాక్ డ్రిల్ చేసేందుకు జిల్లాలోని నదీ పరివాహక ప్రాంతమైన హిందూపూర్, వాసు నగర్ లో 5 ప్రాంతాలతో పాటు మక్తల్ నియోజక వర్గ కేంద్రంలోని ఎల్లమ్మ కుంట కాలనీ, మక్తల్ ఏరియా ఆసుపత్రి ని ఎంపిక చేసినట్లు ఆమె వెల్లడించారు. అంతేకాకుండా జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, మక్తల్ రిలీఫ్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ కృష్ణా నదిలో ఎన్ని క్యూసెక్కుల నీళ్ళు వస్తే వరద ఉధృతి పెరుగుతుందని? వరద సమాచారం వచ్చిన వెంటనే తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 7లక్షల క్యూసెక్కుల నీళ్ళు ఎగువన ఉన్న నారాయణ పూర్ నుంచి వస్తే మూడు గంటలలోపు కృష్ణా నదికి వరద ఉధృతి పెరుగుతుందని, నదీ పరివాహక ప్రాంతాలు జల మయం అయ్యే ప్రమాదం ఉందని కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్. డీ. సీ రాజేందర్ గౌడ్, ఎఫ్ ఆర్ వో సురేష్ రెడ్డి, ఏవో శ్రీధర్, ఆర్టీవో మేఘా గాంధీ, సీపీఓ ఖాఫూ వాహన్, పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, సీఐ శివ శంకర్, కలెక్టరేట్ అధికారిని కల్యాణి, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కొనుగోలు కేంద్రాల ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు బదిలీ చేయాలి ;





(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 16)

నారాయణపేట ,శనివారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక దామర గిద్ద మండలం బాపన్ పల్లి ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నిల్వ ఉన్న ధాన్య బస్తాల పరిస్థితిని పరిశీలిస్తూ, కలెక్టర్ వెంటనే ఆ బస్తాలను లారీల్లో లోడ్ చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. తనిఖీ సమయంలో ఆమె కేంద్రంలో ఇప్పటివరకు ఎంతమంది రైతుల నుంచి ఎన్ని బస్తాల వరి కొనుగోలు చేసినట్లు నమోదు అయ్యిందో, అదే గానే ఎంతమంది రైతులకు ధ్యానం (పేమెంట్) డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయో ఆ సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఔపచారికుల్ని వివరాలు సమర్పించమని, నిల్వ నిర్వహణలో ఏ విధమైన లోపాలు ఉంటే వెంటనే దిద్దుబాటు చేయించాలని అన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న “99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం;- ఘనంగా విద్యా వారోత్సవాలు



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 16)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న “99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” లో భాగంగా శనివారం నిర్వహించిన 6వ రోజు “కళా వైభవం” కార్యక్రమం బాలకేంద్రం, నారాయణపేటలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని విద్యార్థులు చిత్రలేఖనం, హస్తకళలు, సాంస్కృతిక ప్రదర్శనలు మరియు వివిధ కళారూపాలలో అత్యంత ప్రతిభ కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు. పాల్గొన్న ప్రతి విద్యార్థిని జిల్లా విద్యాశాఖ అభినందించింది. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థులలో సృజనాత్మకత, కళాపట్ల ఆసక్తి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ గోవిందరాజు హర్షం వ్యక్తం చేశారు.

## భువనగిరి లో వేరు వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

యాదాద్రి భువనగిరి అక్షర కలం





భువనగిరి పట్టణంలోని మధ్య పెట్రోల్ బంక్ (గాంధీ పార్క్ సమీపంలో) వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భువనగిరి మండలం కూనూరు గ్రామానికి చెందిన వడి గిరి కురుమ (40) మృతి చెందారు. గిరి ఆటో డ్రైవర్. శనివారం మధ్యాహ్నం ఆటో నడుపుతూ డివైడర్ ను ఢీ కొట్టడంతో గిరి కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రి కి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అలాగే మూట కొండూరు మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన బరిగెల నర్సింహా అతని భార్య కలిసి టి ఎస్ 05/ ఈ బి 2922 నెంబర్ గల మోటార్ సైకిల్ పై రాయగిరి నుండి భువనగిరి కి వస్తుండగా భువనగిరి శివారులోని మాస్ కుంట వద్ద మట్టి లోడ్ తో ఉన్న టిప్పర్ వాహనం అతి వేగంగా వచ్చి ఢీ కొనడంతో నర్సింహా కు తీవ్ర గాయాలయ్యాయి. నర్సింహా భార్య స్పాట్ లోనే మృతి చెందింది. భువనగిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు

యాదాద్రి భువనగిరి అక్షర కలం



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని, ఇటీవల నూతనంగా ఎన్నికైన భువనగిరి మున్సిపల్ కో-ఆప్షన్ నలుగురు సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ని వారు ఘనంగా సన్మానించారు. భువనగిరి పట్టణంలోని పలు సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులో ప్రజలు భువనగిరి నుండి ఉప్పల్ వెళ్ళడానికి చాలా ఇబ్బందులకు గురౌతున్నారని వారన్నారు. ప్రధాన కూడళ్లలో బస్సులు ఆగడం లేదని, అలాగే బస్ షెల్టర్ లు నిర్మించాలని, పురాతనమైన భువనగిరి బస్ స్టేషన్ ను పునః నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే ను కోరారు.

## మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడం మనందరి బాధ్యత;

### దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలి;

### బాధితుల పట్ల సమాజపు వివక్షను తగ్గించాలి --- సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 16)

నారాయణపేట: రెవిన్యూ డివిజనల్ ఆఫీస్ ఆవరణలో జిల్లా లీగల్ సర్వీస్స్ అథారిటీ మరియు తెలంగాణ రాష్ట్ర లీగల్



సర్వీసెస్ సంస్థల ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అధ్యక్షతన మానవ అక్రమ రవాణా మరియు వాణిజ్య లైంగిక దోపిడీ పై న్యాయ విజ్ఞాన సదస్సు ఆహ్వానించబడింది. సదస్సులో మాట్లాడుతూ జడ్జి వింధ్య నాయక్ అన్నారు --- అమాయక మహిళలు, పిల్లలు రత్యాగ్రస్తులై మాయమాటలు చెప్పి మంచి భవిష్యత్తు, ఉద్యోగం వంటి వాగ్దానాలతో చీకటి ప్రపంచానికి తీసుకెళ్లబడుతుంటారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు, ముఖ్యంగా యువత ఈ మోసపూరిత వ్యాపారం గురించి అవగాహన పొందాలి. బాధితులకు వైద్య, మానసిక సాయం, శిక్షణా అవకాశాలు కల్పించి సామాజిక భాగస్వామ్యంగా చేర్చాలి. మానవ అక్రమ రవాణా ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నేరపూరిత వ్యాపారంగా ఉంది; ప్రధానంగా మహిళలు, పిల్లలు లక్షల సంఖ్యలో ప్రభావితం అవుతున్నారు. అక్రమ రవాణాదారులు బాధితులను నియంత్రించడానికి హింస, బెదిరింపు, రుణ బానిసత్వం, గుర్తింపు పత్రాల స్వాధీనం వంటి పద్ధతులు వినియోగిస్తారు. ప్రాణాలతో బయటపడిన వారిని నేరపాలుగా కాదు, తీవ్రమైన నేరానికి బాధితులుగా చూడాలి. చట్ట అమలు మరియు సామాజిక స్పందనలు బాధితుల్ని పునఃబాధితులుగా మారించే విధంగా ఉండకూడదు; కలంక బాధ్యత తొలగించి సమగ్ర పునరావాసం అనివార్యమని ఆయన చెప్పారు. సదస్సులో సూచించిన పునరావాస చర్యల్లో సురక్షిత గృహవసతి, వైద్య-మానసిక ఆరోగ్య సేవలు, న్యాయ సాయం, పైగా పునః అక్రమ రవాణా నిరోధకంగా ఉపయోగపడే జీవితోపాధి ప్రత్యామ్నాయాలు ఉంటాయని చెప్పారు. యుక్త వయస్సు రాకముందే బాల్య వివాహాలను పూర్తిగా నివారించాలని, సరైన విద్య, నైపుణ్యాల ప్రభావమే భవిష్యత్ ఉద్యోగ అవకాశాల కోల్పోవడానికి దారి తీస్తుందని తెలిపారు. బాల్య వివాహాలకు పూర్తి అడ్డుకట్ట వేయాల్సిందిగా, బాల్య కార్మిక వ్యవస్థను రూపుమాపాలని అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఆర్థికంగా అభావంతో బాధితులు ఉచిత న్యాయ సహాయం పొందాలి; పేదవారికి 15100 నంబరుకు కాల్ చేసి సాయం పొందవచ్చని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఎల్. రమేష్ (ఆర్.డి.ఓ), శంకర్ నాయక్ (ప్రాజెక్ట్ డైరెక్టర్), తిరుపతయ్య (డి.సి.పీ.యూ), క్రాంతి రేఖ (సఖి సెంటర్ కో --- ఆర్డినేటర్), నర్సిములు (డిస్ట్రిక్ట్ కో --- ఆర్డినేటర్), డాక్టర్ జాం రాజ్ (ఎం.ఓ, యూపీహెచ్), ఏ. వెంకటేశ్వర్లు (ఎస్.ఐ), అశోక్ కుమార్ (డీఎంహెచ్ఓ), విజయ కుమార్, నందు నామాజీ (సీనియర్ అడ్వకేట్), క్రాంతి (పనెల్ అడ్వకేట్), పీ.ఎల్. విస్, ఆశ కార్యకర్తలు మరియు వివిధ మహిళా సంఘాలు.

## పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపు సామాన్యుల పాలిట పిడుగుపాటు

### మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

అక్షర కలం సిద్దిపేట మే 16: పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపు సామాన్యుల పాలిట పిడుగుపాటు అంటూ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తీవ్రంగా మండిపడ్డారు. ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను అడ్డగోలుగా పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. శనివారం నంగునూర్ లో విలేకరుల తో మాట్లాడారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని చైర్మన్



అన్నారు. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై తీవ్రంగా మండిపడ్డారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు. నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని విమర్శించారు. తప్పుడు నిర్ణయల మూలంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలనుతక్షణంఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పాలమకుల పాక్స్ డైరెక్టర్ గంగుల రవి, ఆరెపల్లి సురేష్, సందెబోయిన తిరుపతి, కుసుంభ రాజేశం, పంగ రాజశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, లు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్..

హైదరాబాద్ : మే 16, ( అక్షర కలం న్యూస్ ):

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గెల్లు చంద్రశేఖర్ ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి పనిచేయాలని మంత్రి సూచించారు. గతంలో పనిచేసిన నాయకులతో పాటు కార్యకర్తలను విస్మరించకుండా



పార్టీ నియమాలను లోబడి పనిచేస్తు వచ్చే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చాలని మంత్రి సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

అక్షర కలం సిద్దిపేట మే 16:

సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ నేతృత్వంలో నేడు నారాయణరావుపేట మండలానికి చెందిన జక్కపూర్, గుర్రాలగొంది, మాటిండ్ల, శేఖర్ రావుపేట గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఆర్థికంగా భరోసాను ఇవ్వడానికి, పేద ప్రజలు అనారోగ్య పాలయ్యి ప్రైవేటు హాస్పిటల్లో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి, ఆర్థికంగా దివాళా చేసే పరిస్థితి ఉంటుంది.. అందుకు గాను వారిని ఆర్థికంగా ఆదుకునే ఉద్దేశంతో, ప్రభుత్వం నుండి ఆర్థిక ఉపశమనాన్ని పేద ప్రజలకు అందించాలనే



సంకల్పంతో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడంజరిగిందన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో నేడు క్యాంప్ కార్యాలయంలో లక్షలాది రూపాయల చెక్కులను పేద ప్రజలకు అందించడం ఆనందంగా ఉందని, ఇది తమకు దొరికిన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండీ కలీం, డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, ఎఎంసి వైస్ ఛైర్మన్ బుస్స రాజశేఖర్, ఏఎఎంసి డైరెక్టర్లు రాగుల అశోక్, వినోద్, మండల మైనారిటీ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీం, గుర్రాలగొంది గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుపుల శ్రీనివాస్, కంకణాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
APTELRNI No. 2009/27246

# జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలి...

### - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్ /కొల్చారం మే 16(అక్షర కలం):-**

జనగణన 2027లో భాగంగా సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని, జనాభా గణన, గృహ బాబితా కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. శనివారం రామాయంపేట మండలం అక్కన్నపేట్ గ్రామంలో జనగణన 2027 ఇండ్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఆర్డీఓ రమాదేవి ,తాసిల్దార్ ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ తో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించి, హౌస్ లిస్టింగ్ (ఇంటింటి సర్వే) ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. ఎన్యుమరేటర్లకు ప్రజలు ఖచ్చితమైన వివరాలను అందించాలని సూచించారు. సేకరించిన వివరాలన్నీ గోప్యంగా ఉంటాయాని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అనుభవజ్ఞులైన సిబ్బందిని జనగణన సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లుగా నియమించి వారికి అవసరమైన శిక్షణ అందించడం జరిగిందన్నారు. జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భాగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉందన్నారు. ఈ నెల 11 నుండి జూన్ 9 వరకు జరిగే ఇండ్ల గణన సర్వేను పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ రజిని, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.





## బాలాపూర్ మండల విద్యాశాఖాధికారి క్రిష్ణయ్యను కలిసి వినతి పత్రం అందజేసిన నవ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి పరిషత్ :



**హైదరాబాద్ : మే 16, ( అక్షర కలం న్యూస్ ):**

బాలాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్ణకంటి రంజీత్ కుమార్ తన బృందంతో బాలాపూర్ మండల విద్యాశాఖాధికారి క్రిష్నయ్య ను మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమ ముందస్తు అడ్మిషన్లు, డొనేషన్ ఫీజులు, యూనిఫార్ములు మరియు పుస్తకాల బలవంతపు అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారం తగ్గించే దిశగా విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్ణగంటి రంజిత్ కుమార్ తో పాటు ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ హైదరాబాద్ నగర కార్యదర్శి కొల్లూర్ బీమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శనైశ్వర జయంతి సందర్భంగా తిల-తైల ఘట్టాభిషేకం యజ్ఞం లో పాల్గొన్న మంత్రి దామోదర :





**హైదరాబాద్ : మే16, ( అక్షర కలం న్యూస్ ):**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా ఝరా సంఘం మండలం బర్దిపూర్ లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో శని అమావాస్య, శ్రీ శనైశ్వర జయంతి సందర్భంగా అష్టోత్తర సహస్ర తిల తైల – ఘట్టాభిషేకం యజ్ఞం, జేష్టాదేవి శనైశ్వర స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ రామ్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## మద్దూరు వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 16)**

నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను చూసి మిల్లులకు తరలించాలని ఆదేశించగా, దొడ్డు రకం వడ్లు ఎక్కువగా ఉన్నాయని, కోస్గి ధనలక్ష్మి రైస్ మిల్లు యజమాని బస్తాలను పంపించ వద్దు అని చెప్పి కేవలం కోస్గి మండలానికి చెందిన కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే బస్తాలను మాత్రమే మిల్లుకు తెప్పించుకుంటున్నారని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారికి ఫోన్ చేసి మాట్లాడి మద్దూరు కేంద్రానికి చెందిన ధ్యానం బస్తాలను మిల్లు లో దించుకునేలా చూడాలని ఆదేశించారు. కేంద్రానికి ఇంతవరకు 16 వేల బస్తాలు విక్రయానికి వచ్చాయని, ఇంకా 5 నుంచి 7 వేల బస్తాలు వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు తహసిల్దార్ మహేశ్, పుర కమిషనర్ శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్ట్ చేయాలి

### రాష్ట్ర మహిళా కమిషన్ కి వినతి పత్రం అందించిన తెలంగాణ జన సమితి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అరికిల్ల స్రవంతి, ముత్తు గీతాంజలి

**హైదరాబాద్: మే 16, ( అక్షర కలం న్యూస్ ):**

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ జన సమితి ( టిజేఎస్) మహిళా విభాగం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం (మే 16, 2026) ఆ పార్టీ మహిళా జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అరికిల్ల స్రవంతి, ముత్తు గీతాంజలి సంయుక్తంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్‌కు ఒక అధికారిక లేఖను సమర్పించారు.




**పోక్సో కేసు నమోదైనా అరెస్ట్ చేయకపోవడంపై ఆగ్రహం**

లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం... గత కొంతకాలంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడైన బండి భగీరథ్ ఒక మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రులు వెల్లడించారు. ఈ ఘటనపై ఇప్పటికే 'పోక్సో' చట్టం కింద కేసు నమోదైనప్పటికీ, నేటికీ నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేయకపోవడంపై టీజేఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు."రాజ్యాంగ చట్టం ప్రకారం నిందితుడు ఏ స్థాయి వ్యక్తి అయినా అందరూ సమానమే. కానీ ఇక్కడ కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో నిందితుడి ఆచూకీ కనుగొనే ప్రయత్నం కూడా జరగడం లేదు.అదే సామాన్యులైతే నిందితుడు దొరికే వరకు వారి కుటుంబ సభ్యులను వేధిస్తారు." అని లేఖలో మండిపడ్డారు.వివిధ కారణాల పేరుతో కోర్టులు కూడా విచక్షణతో వ్యవహరిస్తున్నాయని, నిందితుడి అరెస్టు ఆలస్యమైతే బాధిత మైనర్ బాలికకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నిందితుడికి ఉన్న రాజకీయ పలుకుబడి, అధికార అండదండలతో దర్యాప్తు వ్యవస్థలను తనకు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉందని వారు లేఖలో ఆరోపించారు. కావున, అత్యాచారానికి పాల్పడిన నిందితుడు బండి భగీరథ్‌ను ఆలస్యం చేయకుండా వెంటనే అరెస్టు చేసి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, అలాగే ఆ కుటుంబానికి అండగా నిలిచేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ మహిళా విభాగం తరపున రాష్ట్ర మహిళా కమిషన్‌ను వారు గట్టిగా కోరారు.

## సమయపాలనతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.....

### - అప్రమత్తతతో విధులు నిర్వహించాలి.....

### - పరేడ్‌ను పరిశీలించిన మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్....

**మెదక్/ కొల్చారం మే16(అక్షర కలం):-**

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన వారాంతపు పరేడ్‌ను మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది పరేడ్‌లో పాల్గొని డ్రిల్ నిర్వహించారు. సిబ్బంది టర్నౌట్, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఆయుధాల నిర్వహణ విధానాన్ని డీఎస్పీ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. శారీరక దృఢత్వం కోసం ప్రతి రోజు వ్యాయామం, డ్రిల్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రతిష్టను కాపాడే విధంగా సిబ్బంది నడుచుకోవాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు లింగం, నరేష్, సుభాష్, భవాని కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు....

**మెదక్ /కొల్చారం మే16(అక్షరకలం):-**

రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలోని ఐకెపి (ఇందిరా క్రాంతి పథం) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిఎం మార్కెటింగ్ అధికారి ,ఆర్డీవో, డి ఎం సి ఎస్, డీఎస్ఓ తాసిల్దార్ ఎంపీడీవో కలిసి కలెక్టర్ పరిశీలించారు. టోకెన్ విధానం అమలులో ఉందా? అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని సూచించారు. కేంద్రాల్లో , గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయా?అని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 1,32,992 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, 50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 533 కేంద్రాల్లో, 519 కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కోసం పనిచేస్తున్నాయన్నారు.
టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ధాన్యం తేమ శాతాన్ని తప్పనిసరిగా పరీక్షించాలనిసూచించారు. అలాగే రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులను ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అక్కడ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను, రవాణా వివరాలను పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా కొనుగోళ్లు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ రజని, ఎంపీడీవో, సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955